




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక


రైతుభరోసాపై మాట్లాడే అర్హత లేదు




గురువారం 19 జూన్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 87 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


# హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్

**జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్**

**డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని వెల్లడి**

**తెలంగాణ రైజింగ్‌లో గూగుల్ తోడ్పాటు అవసరమన్న సిఎం**



**హైదరాబాద్,జూన్ 18:**

ప్రపంచం మొత్తం డిజిటల్ యుగంగా మారుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ సమాచారం భద్రంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉన్నట్లే అని చెప్పారు. హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని చెప్పారు. 'గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం. నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం. ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారుతోందని ఈ సందర్భంగా అన్నారు.. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ మారాలన్న లక్షయంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్‌లో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తున్నాం అన్నారు. ఇక్కడి మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారు. ప్రభుత్వంలో నూతన ఆవిష్కరణలు, విధానాలు తీసుకొచ్చాం'అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

ఆసియా పసిఫిక్ ప్రాంతంలో గూగుల్ మొదటి సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ను



# ఉత్తరాంధ్ర ఎన్‌కౌంటర్‌లో గాజర్ల రవి మృతి

## రవిపై 25 లక్ష రివార్డు ప్రకటించిన ప్రభుత్వం ఎన్‌కౌంటర్‌తో సొంతూరు వెలిశాలలో విషాదం

**వరంగల్,జూన్ 18:**

ఉత్తరాంధ్రలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా వెలిశాలకు చెందిన గాజర్ల రవి మృతి చెందాడు. ఈ ఘటనతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉలిక్కిపడింది. నాడు విప్లవ ఉద్యమానికి ఊతమిచ్చిన వెలిశాల.. నేడు శోకసంద్రంలో మునిగింది. ఇదే గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్, మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. గాజర్ల రవి మృతి చెందడంతో కుటుంబసభ్యులు, బంధు మిత్రులు శోకసంద్రంలో మునిగారు. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్ వార్ ఉద్యమంలోకి వెళ్లిన గాజర్ల రవి అంచెలంచెలుగా ఎదిగారు.





# ఫోన్ ట్యాపింగ్‌లో కొత్త విషయాలు

## 4200 మందికి పైగా వ్యక్తుల ఫోన్లు ట్యాప్ విచారణ జరిగే కొద్దీ వెలుగు చూస్తున్న అక్రమాలు

హైదరాబాద్,జూన్18:

ఫోన్ ట్యాపింగ్ కేసు తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందే కొన్ని పార్టీలు లేదా వ్యక్తులు ఎన్నికల పక్రియను ప్రభావితం చేస్తున్నారన్న నెపంతో, పలువురు కీలక రాజకీయ నాయకుల ఫోన్‌లు ట్యాప్ చేసినట్లు వెల్లడవుతోంది. తాజాగా ఈ కేసులో 4200 మందికి పైగా వ్యక్తుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుపై ఆరోపణలు వచ్చాయి. 2023 నవంబర్ 15 నుండి 30వ తేదీ మధ్యలోనే



# ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

## జీ7 సదస్సులో ప్రధాని మోడీ స్పష్టీకరణ



న్యూఢిల్లీ,జూన్ 18:

ఉగ్రవాదం ఎక్కడున్నా, ఏ రూపంలో ఉన్నా అది మానవాళికి ప్రధాన శత్రువని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కెనడాలో జరిగిన జీ7 సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని బహిరంగంగా సమర్ధించే దేశాలు తగిన మూల్యం చెల్లించుకుంటాయని హెచ్చరించారు. ఏప్రిల్‌లో జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి మానవత్వంపై జరిగిన దాడిగా మోదీ అభివర్ణించారు. ఉగ్రవాదంపై

# బనకచర్లపై కేంద్రానికి ఫిర్యాదు

**నేడు ఢిల్లీలో కేంద్రమంత్రిని కలవనున్న సిఎం**

**పోలవరం-బనకచర్లతో తెలంగాణకు అన్యాం**

**ఎంపిలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్**

హైదరాబాద్,జూన్18

: బనకచర్ల విషయంలో ఎపి దూకుడుకు కళ్లెం వేసేందుకు ప్రభుత్వం సిద్దమయ్యింది. ఈ మేరకు గురువారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌ని సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల నేతృత్వంలోని బృందం కలవనుంది. బుధవారం సాయంత్రం గోదావరి-బనకచర్లపై ఎంపిలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశానికి సిఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ఎంపిలు, బిజెపి ఎంపిలు డికె అరుణ, రఘునందన్ రావు, బిఆర్ఎస్ ఎంపి రవిచంద్ర,



# హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్

ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇది ప్రపంచంలో ఐదవది మాత్రమే అని తెలిపారు. గూగుల్ ప్రారంభించినప్పటి నుంచి ప్రపంచం మారిపోయిందని.. నేడు మన జీవితాలు పూర్తిగా డిజిటల్‌గా మారాయన్నారు. గోప్యత, భద్రత గురించి నేడు ఆందోళన చెందుతున్నామని తెలిపారు. మన ఆర్థిక వ్యవస్థ, మన ప్రభుత్వం, మన జీవితాలు డిజిటల్‌గా మారాయి. డిజిటల్ సురక్షితంగా ఉంటే, మనం మరింత అభివృద్ధి చెందుతామని చెప్పుకొచ్చారు. అధునాతన సైబర్ సెక్యూరిటీ, భద్రతా పరిష్కారాల కోసం గూగుల్ ఈ సైబర్ సెక్యూరిటీ హబ్‌ను ఉపయోగి స్తున్నందుకు గర్విస్తున్నట్లు తెలిపారు. ఇది నైపుణ్య అభివృద్ధిపై దృష్టి పెడుతుందన్నారు. ఉపాధిని సృష్టించడంతో పాటు దేశం సైబర్ భద్రతా సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. చెడు చేయవద్దన్నది గూగుల్ సంస్థ సిద్ధాంతమని.. ఈ విధానాన్ని తాను ఇష్టపడుతున్నట్లు తెలిపారు. గూగుల్‌లా, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మంచిని మాత్రమే చేస్తుందని నమ్ముతున్నానన్నారు. ఈ విధానం వల్ల ప్రయోజనాలు కొంత నెమ్మదిగా కనిపిస్తాయని.. అయితే మనం దీర్ఘకాలికంగా దృష్టిపెట్టి పనిచేయాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలు ఉత్తమ పెట్టుబడికి అనుకూల రాష్ట్రం కోసం శోధిస్తే దానికి సమాధానం తెలంగాణ అని వస్తుందన్నారు. సెర్చ్‌లో మొదటి లింక్ హైదరాబాద్ వస్తుందని సీఎం రేవంత్ అన్నారు. దీనిని తెలంగాణ రైజింగ్ అని పిలుస్తామని... 2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. 1 కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. గూగుల్ ఆఫీస్ పక్కన రెండున్నర ఎకరాల్లో స్వయం సహాయక సంఘాల మహిళల కోసం స్టాల్స్ ఏర్పాటు చేశామని.. రైతులను సంపన్నులుగా తయారు చేయడంతో పాటు సంతోషంగా ఉంచాలను కుంటున్నామని తెలిపారు. యువతలో నైపుణ్యాలు పెంచడంతో పాటు వారికి ఉపాధి కల్పించాలని అనుకుంటున్నట్లు చెప్పారు. అందుకు గూగుల్ మద్దతు కావాలని.. తెలంగాణ రైజింగ్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా కావాలని కోరుకుంటున్నామన్నారు. గూగుల్, హైదరాబాద్ పాత స్నేహితులన్నారు. 2007లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గూగుల్ తన మొదటి కార్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేసిందని
గుర్తుచేశారు. దాదాపు 7,000 మంది గూగుల్ ఉద్యోగులు నేడు హైదరాబాద్‌ను తమ ఇల్లుగా భావిస్తున్నా రన్నారు. విద్య, భద్రత, మ్యాప్‌లు, ట్రాఫిక్, స్టార్టప్‌లు, ఆరోగ్యం ఇలా అనేక రంగాలలో గూగుల్‌తో కలిసి పనిచేస్తున్నామన్నారు. గూగుల్ ఒక వినూత్న సంస్థ, తమది ఒక వినూత్న ప్రభుత్వమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించినట్లు చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వాలు ట్రాన్సజెండర్స్‌ని నిర్లక్ష్యం చేశాయన్నారు. జీహెచ్‌ఎంసీ కూడా వివిధ పనుల కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించుకుంటోందన్నారు. నాణ్యమైన విద్య తమ లక్ష్యమని.. ఇందుకోసం యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకువస్తున్నామని తెలిపారు. తెలంగాణలో ప్రతీ సంవత్సరం 1.10 లక్షల ఇంజనీర్స్ కాలేజ్‌ల నుంచి వస్తున్నారని... చాలా మంది విద్యార్థులకు నైపుణ్యం ఉండడం లేదన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు కోసం ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందరికీ ఆరోగ్యం తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇవే తన ప్రధాన ఆవిష్కరణలన్నారు. 'గూగుల్ లాగానే, నా ప్రభుత్వంలో భాగస్వాములైన మహిళలు, యువత, రైతులు, పేదలు, మధ్యతరగతి, సీనియర్ సిటిజన్లు, పిల్లలకు ఉన్నతమైన జీవన ప్రమాణాలు కల్పించాలని కోరుకుంటున్నాను. మనం కలిసి గొప్ప ప్రమాణాలను సృష్టిద్దాం. హైదరాబాద్‌లో మీ కొత్త సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేసినందుకు మరోసారి అభినందిస్తున్నాను. మేం గర్వపడేలా మీరు పనిచేస్తారని విశ్వసిస్తున్నాను' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఆసియా-పసిఫిక్ రీజియన్‌లో టోక్యో తర్వాత గూగుల్ మొదలుపెట్టిన రెండో సెంటర్ ఇది. ఇక ప్రపంచవ్యాప్తంగా చూస్తే ఇది ఐదవది కావడం గమనార్హం. గతేడాది ఆగస్టులో సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, హైదరాబాద్‌లో ఈ సెంటర్ ఏర్పాటు చేయాలని కంపెనీ ప్రతినిధులను కోరారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రతా వ్యవస్థలు, ఆన్‌లైన్ సేఫ్టీ టూల్స్‌ను అభివృద్ధి చేయడంలో ఇది కీలకంగా పనిచేయనుంది. ప్రపంచ నిపుణులు, పరిశోధకులు ఇందులో భాగమవుతారు. ఈ కేంద్రం ద్వారా వేలాది ఉద్యోగ అవకాశాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్ర యువతకు లభించే అవకాశముంది. ఐటీ రంగంలో తెలంగాణ మరింత ముందుకు దూసుకుపోతుందన్నది ఈ అభివృద్ధి సంకేతం.

# బనకచర్లపై కేంద్రానికి ఫిర్యాదు

ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. పోలవరం-బనకచర్ల విషయంలో ఎపి విభజన చట్టాన్ని ఉల్లంఘిస్తోందని అన్నారు. ఎపి రిపోర్టుపై స్పందించాలని కేంద్రం తమని అడిగిందని తెలిపారు. పూర్తిస్థాయి నివేదికను కేంద్రానికి సమర్పిస్తామని ఉత్తమ్ పేర్కొన్నారు. తను, సిఎం ఢిల్లీకి వెళ్లి రాష్ట్ర అభ్యంతరాలను తెలుపుతామని స్పష్టం చేశారు. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులకు పెద్ద దెబ్బ అని తెలిపారు. ఈ ప్రాజెక్టును పరిశీలించడం అంటే రాష్ట్ర హక్కులను కాలరాయడమే అని అన్నారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును తిరస్కరించాలని కేంద్రానికి స్పష్టంగా చెప్పామని వెల్లడించారు. గోదావరి ట్రైబ్యునల్ అవార్డును బనకచర్ల ప్రాజెక్టు ఉల్లంఘిస్తుందని.. తెలంగాణకు అనుకూలమైన ఇచ్చంపల్లిని ఎపి వ్యతిరేకించిందని మండిపడ్డారు. అత్యవసరంగా పోలవరం ప్రాజెక్టు అథారిటీ సమావేశం ఏర్పాటు చేయాలని కోరామన్నారు. తెలంగాణ వాటా 968 టిఎంసిలలో కట్టుకొనే ప్రాజెక్టులను ఎపి వ్యతిరేకించిందని.. బనకచర్ల వల్ల మన వాటా జలాలకు కూడ భవిష్యత్తులో ఎదురుదెబ్బ తగులుతుందని అన్నారు. పూర్తయిన ప్రాజెక్టులకు అధిక కేటాయింపులను భవిష్యత్తులో ఎపి అడుగుతుందని పేర్కొన్నారు. దీనిపై కేంద్రానికి జనవరి 22న అభ్యంతరాలను చెప్పామన్నారు. అయితే ఎపి నుంచి డిపిఆర్ అందలేదని కేంద్రం సమాధానం ఇచ్చిందని తెలిపారు.

# గోశాలల నిర్మాణం ఆలోచన అద్భుతం

### గో సంరక్షణకు కమిటీ వేసి...నన్ను మెంబర్ చేయండి
### సిఎం రేవంత్‌కు ఎమ్మెల్యే రాజాసింగ్ సూచన

హైదరాబాద్,జూన్18(: రాష్ట్ర ప్రభుత్వం కొత్త గోశాలలు నిర్మించాలనే నిర్ణయం తీసుకున్నందుకు సీఎం రేవంత్‌రెడ్డికి భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్ ధన్యవాదాలు తెలిపారు. వేల సంఖ్యలో ఆవులు, దూడలు, ఎద్దులను కబేళాల్లో అక్రమంగా చంపుతున్నారని ఆరోపించారు. దీన్ని నివారించేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని కోరారు. 'మోడల్ గోశాలలు నిర్మించే నిర్ణయం చాలా మంచిదని అన్నారు. గో రక్షణ గురించి ఒక స్పెషల్ పోలీస్ ఫోర్స్ ఏర్పాటు చేయండి. అందులో నన్ను కూడా సభ్యుడిగా నియమించండిని రాజాసింగ్ సిఎంకు సూచించారు. దేశంలోని ముఖ్యమంత్రులందరిలో గోవులకు సేవ చేసే నిజమైన ముఖ్యమంత్రి ఎవరు అని అడిగితే గుర్తుకు వచ్చే రెండో పేరు మీదేని అన్నారు. . మొదటి పేరు యోగి ఆదిత్యనాథ్, రెండో పేరు రేవంత్ రెడ్డి. ఇలాంటి పనులు చేస్తే మీకు దేశంలో మంచి గుర్తింపు వస్తుంది. తెలంగాణలో గోవధను నిషేధించాలి' అని రాజాసింగ్ కోరారు.
గో రక్షణ గురించి ఒక స్పెషల్ పోలీస్ ఫోర్స్ తయారు చేయాలని, అందులో ఒక మెంబర్‌గా తనను కూడా ఉంచాలని ఎమ్మెల్యే రాజాసింగ్ సిఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ పనులన్నీ ముఖ్యమంత్రి చేస్తే భారత దేశంలో ఒక మంచి గుర్తింపు దొరుకుతుందని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. తెలంగాణలో గోవుల సంరక్షణకు ఎంత ఖర్చైనా ప్రభుత్వం వెనుకాడబోదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గోవుల సంరక్షణకు సమగ్ర విధానాన్ని రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ముగ్గురు అధికారులతో ఒక కమిటీని నియమించారు. గోవుల సంరక్షణ కోసం వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేయాలని ఈ కమిటీని కోరారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ




ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు ఈ కమిటీలో ఉన్నారు. వేములవాడ, యాదగిరిగుట్ట, హైదరాబాద్ నగర సమీపంలోని ఎనికేపల్లి, పశుసంవర్ధక శాఖ విశ్వవిద్యాలయం సమీపంలోని విశాల ప్రదేశాల్లో తొలుత గోశాలలు నిర్మించాలన్నారు. వేములవాడలో కోడెల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ కనబర్చాలని సీఎం సూచించారు.

# ఆపరేషన్ కగార్‌దే పైచేయి !

ఆపరేషన్ కగార్‌కు నిరసనగా ఇందిరాపార్కు వద్ద అఖిల పక్షాలు మహాధర్నా చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలని పలువురు ఈ మహాధర్నాలో డిమాండ్ చేశారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని కోరారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, తమ్మినేని వీరభద్రం, నారాయణమూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నా జరిగి 24 గంటలు కూడా గడవక ముందే మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగి అగ్రనేతలు ముగ్గురు నేలకొరిగారు. ఈ ఎన్‌కౌంటర్‌తో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉలిక్కిపడింది. నాడు విప్లవ ఉద్యమానికి ఊతమిచ్చిన వెలిశాల.. నేడు శోకసంద్రంలో మునిగింది. ఇదే గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్, ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్ వార్ ఉద్యమంలోకి వెళ్లిన గాజర్ల రవి అంచెలంచెలుగా ఎదిగారు. దళ సభ్యుడి స్థాయి నుంచి కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వంతో మావోయిస్టులు జరిపిన శాంతి చర్చల్లో ప్రతినిధిగా ఉన్నారు. గాజర్ల రవిపై 25 లక్షల రివార్డు ఉంది. మొత్తంగా అగ్రనేతలు అంతా హతమువుతన్నారు. కేంద్రం ఏదైతే కోరుకుంటుందో అదే జరుగుతోంది. నిజానికి పీపుల్స్ వార్ రాకతోనే గ్రామాల్లో పెత్తందారీ వ్యవస్థ అంతరించింది. దొరల సామ్రాజ్యానికి చెక్ పడింది. గడీల పాలన అంతమొందింది. ఊర్లో భూస్వాముల అఘాయిత్యాలు ఆగాయి. రాజకీయ నేతల దూకుడు తగ్గింది. ఏదైనా పనిచేయాలంటే రాజకీయ నాయకులు భయపడేవారు. కానీ ఇప్పుడు రాజకీయ నాయకుల పెత్తనం పెరిగింది. భయమన్నది లేకండా పోయింది. అఇకారంలోకి వచ్చి భూములను కబ్జా చేస్తున్నారు. అప్పనంగా అమ్ముకుంటున్నారు. తప్పుడు పనులు చేసే రాజకీయ నాయకులకు, బూకబ్జాదారులకు పీపుల్స్ వార్ హయాలో భయం ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేకుండా పోయింది. ఎందుకంటే దళాలను చుట్టుముట్టి మట్టుబెడుతున్న కారణంగా మావోలు అంతరించి పోతున్నారు. ముఖ్యంగా మావోలను అంతమొందించాలని కేంద్రం కంకణం కట్టుకుంది. ఈ సమయంలో ఇక చర్చలకు తావు లేదన్న విధంగా కేంద్రం మొండిగా ఉంది. మావోలపైనే ఎందుకనో దూకుడుగా వ్యవహరిస్తోంది. కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత కానీ, మణిపూర్‌లో అల్లర్లు అణచివేయడంలో కానీ ఇంత దూకుడు కనిపించడం లేదు. అందుకే ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరి స్తోందని మహాధర్నాలు పలువురు నేతలు విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో ఎక్కువ మంది ఆదివాసీలే చనిపోతున్నారని కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతియుత చర్చలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ తమ పార్టీ దృష్టిలో ఆపరేషన్ కార్పొరేట్ కబ్జా అని.. మానవత్వానికి ఇది ఒక మచ్చ అని పలువురు విమర్శించారు. అణచివేయాల్సింది మావోయిస్టులను కాదు.. దోపిడీనని ఈ ధర్నాలో పాల్గొన్న వారు గళమెత్తారు. మావోయిస్టులను చంపడం కాదు.. జల్, జంగిల్, జమీన్ నినాదానికి పరిష్కారం చూపించాలని కోరారు. ఆదివాసీ, పౌర సంఘాలతో భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపాలన్నారు. శాంతి చర్చలు జరపకపోవడం వల్లే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం నెలకొందని చెప్పారు. 'మావోయిస్టులతో చర్చలు జరపాలని మేం అంటే.. మమ్మల్ని మావోయిస్టులు అంటున్నారు. మేం మావోయిస్టులు అయితే మైకులు ఎందుకు పట్టుకుంటాం.. తుపాకులు పట్టుకునే వాళ్లం'అని కూడా అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ సమస్య నైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోందని ,నక్సలైట్లు చర్చలకు సిద్ధంగా ఉంటే..ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు.

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో మావోయిస్టులతో చర్చలు జరిపారని, మోదీ ప్రభుత్వం మాత్రం మావోలతో చర్చలకు సిద్ధంగా ఉన్నా చంపేస్తోందని విమర్శించారు. మావోయిస్టులను చంపడం తాత్కాలిక ఉపశమన మేనని శాశ్వత పరిష్కారం కాదని గుర్తు చేశారు. శాంతిచర్చలు జరిపితే పరిష్కారం దొరుకుతుందని మోదీ, అమిత్‌షా గ్రహించాలని చెప్పారు. అడవుల్లోని ఖనిజ సంపదను అంబానీ,అదానీలకు దోచిపెట్టేందుకే అమిత్ షా ..నక్సలైట్ రహిత దేశంగా చేస్తామంటున్నారని కూడా విమర్శలు గుప్పించారు. పాకిస్తాన్ తో చర్చలు జరిపిన కేంద్రం.. భరత మాత ముద్దు బిడ్డలైన మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు. అన్యాయాన్ని అడిగిన వాడు నక్సలైట్.. అడగని వాడు ఆల్ రైట్ అనే ఉద్దేశంతో కేంద్రం వ్యవహరిస్తుందని విమర్శించారు. అణిచివేయాల్సింది మావోయిస్టులను కాదు దోపిడీని అని అన్నారు. మావోలతో చర్చలు జరపకున్నా సరే... ఆదివాసీ సంఘాలతో చర్చలు జరపాలని సూచించారు. భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపండి. దేశంలోని సహజ వనరులను ప్రజల అభివృద్ధి కోసమే వాడాలని రాజ్యాంగంలో తెలిపిందన్నారు. చర్చలు జరిపితే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం ఆగుతుందన్నారు. చర్చలు జరగకుంటే మావోయిస్టులకు ఇబ్బంది లేదు... ప్రభుత్వానికి ఇబ్బంది లేదు. కానీ ఆదివాసీ బిడ్డలకు కష్టం వస్తుంది.. వారి హక్కుల భంగం కలుగుతుందని హెచ్చరించారు. కార్పొరేట్ సంస్థలకు అటవీ సంపదను కట్టబెట్టే కుట్రలో భాగంగానే ఆదివాసీలపై కేంద్రం యుద్ధం చేస్తుందన్నారు. అడవిలోకి కేంద్రం ఎందుకు వెళ్తోంది. ఆపరేషన్ కగార్ ప్రైవేట్ సంస్థల కోసమే అని విమర్శించారు. మొత్తంగా ఇప్పుడు కేంద్రం అనుకున్న విధంగా మావోలు అంతమొందించే ప్రక్రియ తుదిదశకు చేరుకుంది. అయితే దోపిడీ ఉన్నంతకాలం పోరాటం ఉంటుంది. రాజకీయ దోపిడీ ఉంటే తిరుగుబాటు తప్పదని చరిత్ర రుజువు చేసింది.
రాజకీయ దోపిడీని అరికట్టాలి. జబ్బుకు చికిత్స చేయడం కన్నా అసలు జబ్బులే రాకుండా నిరోధించ గలగడం ముఖ్యమని వైద్యశాస్త్రంలో చెబుతారు. అందుకోసం కృషి చేయడం మంచిది. సమాజంలో ఉత్పన్నమయ్యే అశాంతికి, ఇతర సమస్యలకు పరిష్కారం చూపకుండా కేవలం మావోలను అణచివేస్తే సమస్య సమిసి పోదని గుర్తించాలి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా, ప్రజలు అసంతృప్తితో చేసే ఆందోళనలపై ప్రభుత్వం తమ బలాన్ని, బలగాలను ప్రయోగించడం వల్ల లాభం లేదు. ఉద్యమాలను, ఆందోళనలను ప్రతిష్ఠగా తీసుకొని ఎంత గొప్పగా వాటిని అణచివేశామో చెప్పుకోవడం సరికాదు. మార్చి 31 వరకు సంపూర్ణంగా నక్సలిజాన్ని నిర్మూలిస్తామని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ ప్రస్తుతం ఎక్కడైతే కేంద్రీకరించి పని చేస్తుందో ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి వారిని మట్టుపెడుతున్న తీరుతో వారు అంతమొందడం ఖాయం కానీ...ప్రజల్లో గూడుకట్టుకున్న ఆందోళనలను మాత్రం అణచివేయడం సాధ్యం కాదని గుర్తించాలి.



## ఉత్తరాంధ్ర ఎన్‌కౌంటర్‌లో
# గాజర్ల రవి మృతి

దళ సభ్యుడి స్థాయి నుంచి కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వంతో మావోయిస్టులు జరిపిన శాంతి చర్చల్లో ప్రతినిధిగా ఉన్నారు. గాజర్ల రవిపై 25 లక్షల రివార్డు ఉంది. పెత్తందార్ల వ్యవస్థకు వ్యతిరేకంగా తాడిత, పీడిత, బలహీన వర్గాల కోసం పోరుబాట ఎంచుకున్న వారిలో వెలిశాలలోని గాజర్ల కుటుంబం ఒకటి. కుటుంబంలోని అందరు కూడా అప్పటి పీపుల్స్ వార్ ఉద్యమం వైపు అడుగులు వేశారు. గాజర్ల కుటుంబంలోని నలుగురు సోదరుల్లో ముగ్గురు అజ్ఞాతంలోకి వెళ్లారు. పెద్దవాడైన సమ్మయ్య సింగరేణిలో పనిచేసి పదవీ విరమణ చేసి హన్మకొండలో స్థిరపడ్డారు. ఆయనపై కూడా మావోయిస్ట్ సానుభూతిపరుడిగా ముద్రవేయడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. మిగతా ముగ్గురు అప్పటి పీపుల్స్ వార్ ఉద్యమంలో చేరి అజ్ఞాతంలోకి వెళ్ళారు. వీరిలో గాజర్ల సారయ్య అలియాస్ ఆజాద్.. 35 ఏళ్లకు పైగా మావోయిస్ట్ పార్టీలో పనిచేసి బుధవారం జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందారు. మరో సోదరుడు గాజర్ల అశోక్ అలియాస్ ఐతు కూడా అజ్ఞాతంలోనే ఉండి అనారోగ్య కారణాలతో జనజీవన స్రవంతిలో కలిశారు. పోరుబాట వీడి కొంతకాలం పాటు మీడియాలో చేరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి పనిచేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పరకాల నియోజకవర్గం నుంచి టికెట్ కోసం ప్రయత్నించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. అజ్ఞాతంలోనే ఉన్న మరొకరే గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్. నాలుగు దశాబ్దాల్లో అంచెలంచెలుగా కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2004 అక్టోబర్‌లో జరిపిన శాంతి చర్చల్లో మావోయిస్టు పార్టీ తరపున ప్రతినిధిగా గాజర్ల రవి అలియాస్ గణేశ్ ఉన్నారు. ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి హోదాలో శాంతి చర్చల్లో పాల్గొన్నారు. శాంతి చర్చల ఎజెండాను తయారు చేయడంలో కామ్రేడ్ గాజర్ల రవి కీలక పాత్ర పోషించారు. ఎన్కౌంటర్ లో మృతిచెందిన గాజర్ల రవి అలియాస్ గణేశ్ పై 25 లక్షల రివార్డ్ ఉన్నది. పార్టీలో వివిధ హోదాల్లో పనిచేస్తూ కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు.

# రైతుభరోసాపై మాట్లాడే అర్హత లేదు

### బిఆర్‌ఎస్ నాయకులకు మంత్రి తుమ్మల కౌంటర్
### వరుసగా నాలుగోరోజు రైతు ఖాతాల్లో నగదు జమ

హైదరాబాద్,జూన్18:
రైతుభరోసా విషయంలో భారాస నాయకులకు తమ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గతంలో భారాస ప్రభుత్వం ఒక సందర్భంలో మినహా వానాకాలం రైతుబంధు సహాయం ఎప్పుడూ సాగు కాలానికి ముందుగా ఇవ్వలేకపోయింది. ప్రతిసారి ఆలస్యంగా రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లోకి జమ చేసింది. కానీ తాము ప్రకటించిన మేరకు నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు. రైతుభరోసా పథకం కింద ఎకరాకు రూ.5 వేల నుంచి రూ.6 వేలకు పెట్టుబడి సహాయం పెంచి రైతులకు అందజేస్తున్నాం. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఇవ్వాల్సిన యాసంగి సీజన్ సంబంధించిన రైతుబంధు నిధులు ఇవ్వకుండా గత ప్రభుత్వం వదిలేస్తే.. మేం అధికారంలోకి రాగానే ఆ నిధులు కూడా చెల్లించాం. రైతుల సంక్షేమం కోసం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే దాదాపు రూ.77,000 కోట్లు రైతు సంక్షేమం కోసం ఖర్చు పెట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని తుమ్మల అన్నారు. రాష్ట్రంలో రైతుభరోసా పథకం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లోకి పెట్టుబడి సాయం జమ కొనసాగుతోంది. మూడో రోజు బుధవారం 4 ఎకరాల విస్తీర్ణం వరకు రైతుభరోసా నిధులు జమ కోసం ప్రభుత్వం మరో రూ.1,313.53 కోట్లు విడుదల చేసింది. మరో 21.89 లక్షల ఎకరాలకు సంబంధించి 6.33 లక్షల మంది రైతులు లబ్ధిపొందుతున్నారు. ఇప్పటి వరకు మొత్తం రూ.5215.26 కోట్లు రైతుభరోసా కోసం విడుదల చేసి 58.04 లక్షల మంది రైతులకు సాయం అందించినట్లైంది. 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వరుసగా మూడో రోజు రైతుభరోసా నిధులు విడుదల చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా సాగు యోగ్యమైన అన్ని భూములకు ఈ సహాయం అందిస్తామని స్పష్టం చేశారు. సీఎం ఇచ్చిన హామీ మేరకు వానాకాలం రైతుభరోసా నిధులు జమ చేస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా 9 రోజుల్లో రైతుభరోసా సహాయం పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికైనా భారాస నాయకులు ఆత్మ విమర్శ చేసుకుని ప్రభుత్వంపై విమర్శలు మానుకోవాలి. లేదంటే రైతాంగం ఎప్పటికీ క్షమించదు'అని మంత్రి తుమ్మల అన్నారు.

# మావోలకు మరో ఎదురుదెబ్బ

### రంపచోడవరం ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మృతి
### మృతుల్లో అరుణ,గాజర్ల రవి, అంజు ఉన్నట్లు గుర్తింపు

రంపచోడవరం,జూన్ 18: మావోయిస్టులకు మరో భారీ ఎదరుదెబ్బ తగిలింది. మరో అగ్రనేత హతమయ్యాడు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. దేవీపట్నం మండలం కొండమొదలు అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టు కీలక నేతలు మృతిచెందారు. వీరిలో ఇటీవల మృతిచెందిన మావోయిస్టు అగ్రనేత చలపతిరావు భార్య, స్పెషల్ జోన్ కమిటీ సభ్యురాలు అరుణతో పాటు కేంద్ర కమిటీ సభ్యుడుయ గాజర్ల రవి అలియాస్ ఉదయ్, ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ ఏసీఎం అంజు ఉన్నట్లు గుర్తించారు. ఘటనాస్థలంలో మూడు ఏకే 47 రైఫిల్స్‌ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. 2018లో డుంబ్రిగుడ సమీపంలో జరిగిన ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ హత్య కేసులో అరుణ నిందితురాలిగా ఉన్నారు. ఆమె స్వస్థలం విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం కరకవానిపాలెం. ఉదయ్‌పై రూ.25లక్షలు, అరుణపై రూ.20లక్షల రివార్డు ఉంది. మావోయిస్టుల మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి
తీసుకురానున్నారు. కాల్పులు జరిగిన ప్రాంతానికి మారేడుమిల్లి సీఐ, దేవీపట్నం ఎస్సై, పోలీసు సిబ్బంది బయల్దేరారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో కొత్త విషయాలు

కనీసం 618 మంది నేతల ఫోన్లను ట్యాప్ చేశారట. ఇందులో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వైసీపీ నాయకులు కూడా
ఉన్నారు. గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేశ్ రెడ్డి, కోటింరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి వంటి నాయకుల ఫోన్లను కూడా ప్రభాకర్ రావు నేతృత్వంలోని బృందం ట్యాప్ చేసినట్లు సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీ సహా అనేక పార్టీల కీలక నేతలు, అనుచరుల ఫోన్లు కూడా ట్యాపింగ్ లక్ష్యంగా మారాయి. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) వేగంగా దర్యాప్తు కొనసాగిస్తోంది. నిన్న ఒక్కరోజే తొమ్మిది మంది సాక్షుల స్టేట్‌మెంట్‌లు రికార్డు చేశారు. అందులో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, గద్వాల మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సరిత, ఆమె భర్త తిరుపతయ్య, గాంధీ భవన్‌కు చెందిన నలుగురు ఉద్యోగులు ఉన్నారు. ఇవన్నీ మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు ఇచ్చిన ఆధారాలతో వెలుగులోకి వచ్చాయి. ఈ రోజు పీసీసీ అధికార ప్రతినిధి జయపాల్ రెడ్డి సిట్ ముందు హాజరై స్టేట్‌మెంట్ ఇచ్చారు. అదే విధంగా ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావును కూడా విచారించారు.

# ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

ద్వంద్వ ప్రమాణాలకు చోటు ఉండకూడదన్నారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువు. ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టే అన్ని దేశాలు దీన్ని వ్యతిరేకించాలి. ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం మన ఆలోచనలు, విధానాలు స్పష్టంగా ఉండాలి. ఏదైనా దేశం ఉగ్రవాదానికి మద్దతిస్తే అందుకు ఆ దేశం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మోదీ పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్ దేశాలు అనిశ్చితి, సంఘర్షణలతో ఎక్కువగా బాధపడుతున్నాయని మోదీ వ్యాఖ్యానించారు. ఆహారం, ఇంధనం, ఎరువులు, ఆర్థిక సంక్షోభాలతో ముందుగా దెబ్బతినేది వారేనన్నారు. గ్లోబల్ సౌత్‌లో నెలకొన్న ఆందోళనలు, ప్రాధాన్యతలను ప్రపంచ వేదికపై లేవనెత్తడాన్ని భారత్ తన బాధ్యతగా భావిస్తోందన్నారు. ఇక, ప్రధాని డీప్‌ఫేక్ గురించి కూడా మాట్లాడారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయమన్న మోదీ.. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌పై వాటర్ మార్కింగ్ లేదా స్పష్టమైన గుర్తు ఉండాలన్నారు. ఈ శతాబ్దంలో సాంకేతికతపై పరస్పర సహకారం అవసరమన్నారు.
కృత్రిమ మేధస్సు చుట్టూ ఉన్న ఆందోళనలను పరిష్కరించి, ఆవిష్కరణలు ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పర్యటన నేపథ్యంలో మోదీ కెనడా ప్రధాని మార్క్ కార్నీ, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, జపాన్ ప్రధాని షిగెరు ఇషిబాతో సహా పలువురు ప్రపంచ నాయకులను కలిశారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని ఐరోపాలోని క్రొయేషియాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

# సింగరేణి సంస్థకు జాతీయ స్థాయి గుర్తింపు....

**ప్రతిష్టాత్మక ఐసిఎంఐ పురస్కారానికి ఎంపిక.**
**మెగా పరిశ్రమల విభాగంలో మూడో బహుమతి కైవసం.**
**హర్షం వ్యక్తం చేసిన సిఎండి ఎన్.బలరామ్.**



బెల్లంపల్లి, జూన్ 18( అక్షరం న్యూస్)
సింగరేణి అవలంబిస్తున్న వ్యయ నియంత్రణ చర్యలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. దేశంలో పార్లమెంటు చట్టం క్రింద ఏర్పడిన చట్టబద్ధ ప్రతిష్టాత్మక సంస్థ అయిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఎంఏఐ) వారు ఏటా ప్రదానం చేసే జాతీయ స్థాయి పురస్కారానికి సింగరేణి ఎంపికైంది. సింగరేణి అనుసరిస్తున్న వ్యయ నియంత్రణను ప్రశంసిస్తూ మెగా పరిశ్రమల విభాగంలో ఐసీఎంఏఐ తృతీయ బహుమతికి ఎంపిక చేసినట్లు ఐసీఎంఏఐ పేర్కొంది. 2024 సంవత్సరానికి గాను నేషనల్ అవార్డు ఫర్ ఎక్స్ లెన్స్ ఇన్ కాస్ట్ మేనేజ్మెంట్లో తృతీయ బహుమతికి సింగరేణిని ఎంపిక చేసినట్లు ఐసీఎంఏఐ అధ్యక్షులు సి.ఎం.ఎ. బిభూతి భూషణ్ నాయక్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, నేషనల్ కంపెనీ లా అప్పీలెట్ ట్రిబ్యూనల్ ఛైర్పర్సన్ జస్టిస్ ఎస్.జె. ముఖోపాధ్యాయ నేతృత్వంలోని న్యాయ నిర్ణేతల బృందం సింగరేణిని మూడవ బహుమతికి ఎంపిక చేసినట్లు వెల్లడించారు.

ఈ నెల 23వ తేదీన సాయంత్రం ఢిల్లీలోని విజ్ఞాన భవన్లో బహుమతి ప్రదానం ఉంటుందన్నారు. అదే రోజు ఉదయం విజ్ఞాన భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొనే 12వ జాతీయ విద్యార్థుల స్నాతకోత్సవంలో బహుమతి గ్రహీతలు కూడా పాల్గొనాల్సిందిగా కోరారు. ప్రభుత్వ సంస్థల్లో మెగా పరిశ్రమల విభాగంలో అనేక పరిశ్రమలు ఉండగా వీటిలో ఖర్చు నియంత్రణలో సింగరేణి సంస్థకు మూడో స్థానం లభించడం పట్ల ఛైర్మన్ ఎన్. బలరామ్ తన సంతోషం వ్యక్తం చేశారు. ఇది సింగరేణి ఉద్యోగులు, అధికారుల సమష్టి కృషికి లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు.
ఛైర్మన్ గానే కాక, డైరెక్టర్ ఫైనాన్స్ గా ఏడు సంవత్సరాలుగా విశేష సేవలు అందిస్తున్న సిఎండి ఎన్.బలరామ్ ఖర్చు నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆర్థికపరమైన అంశాల్లో పలు సంస్కరణలను తీసుకొచ్చారు. ముఖ్యంగా ఉత్పత్తి ఖర్చులు తగ్గించడం కోసం పలు రకాల చర్యలు తీసుకున్నారు. బొగ్గు, ఓవర్ బర్డెన్ తొలగింపులో తీసుకున్న ఆర్థిక వెసులుబాటు చర్యలు ఉత్పత్తి, ఉత్పాదకతలు పెంచడానికి ఎంతగానో దోహదపడ్డాయి. భారీ యంత్రాలకు కావలసిన విడి భాగాలను గతంలో ఇబ్బడి ముబ్బడిగా కొంటుండేవారు, అయితే స్పేర్ పార్ట్శ్ను కచ్చితంగా ఎన్ని అవసరమో అంచనా వేసి అన్ని మాత్రమే కొనడం వల్ల భారీ వ్యయ నియంత్రణ సాధించగలిగారు. ఇవే కాకుండా ప్రతీ విభాగంలో వృథాను అరికట్టారు. గనుల వారీగా వ్యయ నియంత్రణ చర్యలు చేపట్టారు. ఇది మంచి ఫలితాలను ఇచ్చింది. వీటన్నిటికన్నా ముఖ్యంగా సింగరేణి సంస్థలోని అన్ని రకాల ఆర్థిక వ్యవహారాలను ఎస్.ఎ.పి ద్వారా నిర్వహించడం వల్ల దుబారాకు అవకాశం లేకుండా, అన్ని వ్యవహారాలు పారదర్శకంగా నిర్వహించబడుతున్నాయి. బొగ్గు అమ్మకాలు, సింగరేణికి కావలసిన యంత్రాలు, వస్తువుల కొనుగోళ్లు, సింగరేణి పొందే సేవలు, కార్మికుల జీత భత్యాలు, అలవెన్స్ లు, బోనస్ లు, ఇలా కీలకమైన విభాగాల్లో అన్ని రకాల ఆర్థిక లావాదేవీలను ఎస్.ఎ.పి ద్వారా నిర్వహిస్తూ పెద్ద ఎత్తున వ్యయ నియంత్రణ సాధించబడిందని తెలిపారు.

# ఊరికో బస్సు... ఇంటికో దీపం అనే నినాదంతో పని చేస్తున్నాం...

**డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**
**గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ నూతన ఆర్టీసీ రూట్ లను ప్రతిపాదించాలి..**
**మహిళల ఉచిత బస్సు ప్రయాణం కొరకు ఆర్టీసీకు 6210 కోట్ల చెల్లింపు..**
**మధిర పట్టణంలో 10 కోట్ల రూపాయలతో చేపట్టిన నూతన బస్ స్టాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం..**









ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 18 (అక్షరంన్యూస్)

ఊరికో బస్సు... ఇంటికో దీపం అనే నినాదంతో పని చేస్తున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.బుధవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర పట్టణంలో 10 కోట్ల రూపాయలతో చేపట్టిన బస్ స్టాండ్ నిర్మాణ పనులకు, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా లిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి 1987 లో మొదలైన మధిర డిపో అంచెలంచెలుగా ఎదిగిందని అన్నారు. 1978 లో మర్రి చెన్నారెడ్డి నాయకత్వంలో ఊరికి ఒక బస్సు ఇంటికి ఒక దీపం అనే స్లోగన్ తో ప్రభుత్వం ఏర్పాటు జరిగిందని అన్నారు.

ఆర్టీసీని ప్రజా ప్రభుత్వం ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటుందని, గత పాలకుల వివక్షను అధిగమిస్తూ నేడు ఆర్టీసీ బాగు పడుతుందని అన్నారు. సామాన్యులకు రవాణా సౌకర్యం కల్పించే వేదిక ఆర్టిసి మాత్రమేనని అన్నారు.

10 సంవత్సరాల గత ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ తీవ్రంగా నష్టపోయిందని, రవాణా శాఖ మంత్రివర్యులు చేసిన కృషి ఫలితంగా నేడు లాభాల బాట పట్టిందని అన్నారు. మహిళలు ఎక్కడికి వెళ్లినా ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం ఆర్టీసీ బస్సులలో కల్పించామని అన్నారు. ప్రజా ప్రభుత్వం 6210 కోట్ల రూపాయలను మహిళల బదులు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని అన్నారు.

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగా మధిర పట్టణంలో ఆధునిక వసతులతో బస్టాండ్ నిర్మించేందుకు 10 కోట్ల రూపాయలు మంజూరు చేసిన రవాణా శాఖ మంత్రికు డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు.

డీజిల్ తో నడిచే బస్సుల నుంచి ఎలక్ట్రిక్ బస్సులకు క్రమ పద్ధతిలో ప్రభుత్వం మారుతుందని, మహిళా సంఘాల ద్వారా 600 ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసి ఆర్టీసీ సంస్థకు అద్దెకు అప్పగించి వారి ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు తయారు చేశామని అన్నారు.

మధిర పట్టణంలో భవిష్యత్తులో అవసరమైన నూతన బస్సులను ఇక్కడి డ్వాక్రా సంఘాల ద్వారా మాత్రమే కొనుగోలు చేస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ నూతన బస్సు రూట్ లను ప్రతిపాదించాలని అన్నారు.

ఆర్టీసీ బస్సు స్టాండ్ లలో రూఫ్ టాప్ పై సోలార్ విద్యుత్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మధిర పట్టణంలో బస్టాండ్ రికార్డు సమయంలో పూర్తి చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు.

కార్యక్రమంలో లిరవాణ, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూలి 1987 లో 4 బస్సులతో ప్రారంభమైన మధిర బస్ స్టాండ్ నేడు 70 బస్సుల స్థాయికి చేరిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటలలోగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని అన్నారు. గత పాలకుల హయాంలో నూతన బస్సు కొనకుండా, ఆర్.టి.సి. ఆర్థికంగా చాలా నష్టపోయిందని అన్నారు.

మహాలక్ష్మి పథకం వల్ల బస్సులకు మరోసారి డిమాండ్ పెరిగిందని, నూతన బస్సులు మహిళా సంఘాల ద్వారా కోనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రతి నెల దాదాపు 300 కోట్ల రూపాయలు ఆర్టిసికు మహాలక్ష్మి పథకం క్రింద ప్రభుత్వం చెల్లిస్తున్నదని అన్నారు.

ఆర్టీసీలో నూతన బస్సులు కొనుగోలు చేయడమే కాకుండా బస్టాండ్ వంటి సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆర్టిసి కార్మికుల కృషి ఫలితంగా ప్రతిరోజు లక్షల మంది గమ్యస్థానం చేరుకుంటున్నారని, ఖమ్మం జిల్లాలో రోజూ రెండు లక్షలకు పైగా ప్రజలు ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తున్నారని, వీరిలో లక్షా 32 వేల మంది మహిళలు ఉంటారని అన్నారు.

గ్రామీణ ప్రజలకు లైఫ్ లైన్ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అని, మధిర పట్టణంలో 10 ప్లాట్ ఫాం, వెయిటింగ్ రూమ్, టాయిలెట్స్ వంటి ఇతర సదుపాయాలతో బస్టాండ్ నిర్మాణం జరుగుతుందని అన్నారు.

అనంతరం డిప్యూటి సీఎం, మంత్రులు బస్సులను ప్రారంభించి ప్రయాణికుల సీట్లలో కూర్చొనీ కొద్ది దూరం ప్రయాణించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహరావు, కరీంనగర్ జోన్ టిజిఎస్ ఆర్టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలోమన్, ఆర్టీసీ ఇంజనీరింగ్ అసెట్ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెరుకుపల్లి వెంకన్న, ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ అజ్మీరా సరిరాం, ఆర్టీసీ చీఫ్ సివిల్ ఇంజనీర్ జోగు భాస్కర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వం లక్ష్యం...

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ /జూన18 (అక్షరంన్యూస్)
తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలోరైతు వేదిక లో భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి బుధవారం భూ భారతి రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేశారు. ఈ





సందర్భంగా కల్లూరు ఆర్డీవో రాజేంద్ర గౌడ్ మాట్లాడుతూ, రైతుల భూ సమస్యల పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ప్రతి ఒక్కరు భూ భారతి రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేష్ బాబు ఆర్ఐ ఖాజా మహాయుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దివెల కృష్ణయ్య, సామలేనిరామ్ అప్పారావు, జక్కంపూడి రమేష్, పంచాయతీ కార్యదర్శి, సాయికుమార్, ఏవో మాధవి ,పంచాయతీ గుమస్తా నల్లగట్ల లాజర్, పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోల నుండి పడి విద్యార్థి మృతి



**బెల్లంపల్లి,జూన్ 18( అక్షరం న్యూస్)**
బెల్లంపల్లి పట్టణం బాపూక్యాంపు బస్తిలోని ఎడ్ కేర్ పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న రిహన్ ( 6 ) స్కూల్ నుండి ఆటోలో ఇంటికి వెళ్తున్నా సమయంలో సుభాష్ నగర్ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో పంది రోడ్డుకు అడ్డం రావడంతో పందిని తప్పించబోయి ఆటో కట్ చేయడంతో ఆటోలో కూర్చున్న రిహాన్ కింద పడిపోయి తలకు తీవ్ర గాయాలయ్యాయి, తీవ్ర గాయాలైన రిహాన్ ను బెల్లంపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు, ఆసుపత్రి లో పరిశీలించిన వైద్యులు అప్పటికె రిహన్ మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారు...పట్టణంలోని సుభాష్ నగర్ కు చెందిన కలుగుర సంతోష్ జ్యోతి లకు ఇద్దరు సంతానం రిహన్ పెద్దవాడు, కూతురు సమన్వికుమారుదు రిహన్,మృతి చెందడం తొ ఆసుపత్రి లో తల్లిదండ్రులు కన్నీరు అందరిని కలచివేశాయ్...బెల్లంపల్లి 2టౌన్ ఎసై మహేందర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు...

## నేత్రదాతకు వందనం



**ఓదెల/పెద్దపల్లి జూన్18(అక్షరం న్యూస్)**
ఓదెల గ్రామానికి చెందిన నేత్రదాత రాచర్ల పోచమ్మ సగృహంలో నేత్రదాతకు సంస్మరణ సభ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన బంధువులకు అవయవ నేత్రదానాలకు గురించి అవగాహన కల్పించిన సదా ఆశయ పౌండేషన్ సభ్యులు అనంతరం నేత్రదాత కుటుంబానికి జ్ఞాపికను అందించారు ఈ సందర్భంగా సదా ఆశ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మచారి మాట్లాడుతూ మానవ శరీరం ఎంతో విలువైందని దాని విలువ తెలియక మనము దాన్ని ఖననం చేస్తామని చనిపోయిన వెంటనే సదాశివ ఫౌండేషన్కు సమాచారం అందిస్తే నేత్రాలు గాని అవయవాలు గాని దానం చేసి ఇంకొకరి ప్రాణాలు కాపాడచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో సదా ఆశ ఫౌండేషన్ సభ్యులు నేత్రదాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## నూతన రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు






**ఓదెల/పెద్దపల్లి జూన్18(అక్షరం న్యూస్)**
ఓదెల మండలంలోని రూపు నారాయణపేట గ్రామంలో 33 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు మరియు 22 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేసి నూతన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అనంతరం ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేసి తదుపరి ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణాలకు ముగ్గులు పోసి లబ్ధిదారులకు పట్టాలనులబ్ధిదారులకు అందించారుఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ దీరజ్ గారు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా మంత్రి పదవి స్వీకరించిన వివేక్ వెంకటస్వామిని సన్మానించిన సతీష్



**ఓదెల /పెద్దపల్లి జూన్ 18 (అక్షరం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన వివేక్ వెంకటస్వామిని హైదరాబాద్ మినిస్టర్ భవన్లో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన అల్లం సతీష్ ఈ సందర్భంగా అల్లం సతీష్ మాట్లాడుతూ ఓదెల మండల అభివృద్ధికి తోడ్పడాలని అదేవిధంగా మల్లికార్జున స్వామి ఆలయం అభివృద్ధికి సహకరించి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరినట్లు అల్లం సతీష్ తెలిపారు దానికి మంత్రి సానుకూలంగా స్పందించి తప్పకుండా మండల అభివృద్ధికి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారని అల్లం సతీష్ తెలిపారు

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను మర్యాద పూర్వకంగా కలిసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 18 (అక్షరంన్యూస్)**
ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి బుధవారం ఖమ్మం క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరికి డిప్యూటీ సీఎం శుభాకాంక్షలు తెలియజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రిగా నియామకమైన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిశానని, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు ఖమ్మం పర్యటనలో ఉన్నారని తెలుసుకొని హైదరాబాద్ నుంచి వచ్చి మర్యాద పూర్వకంగా కలిశానని క్యాంపు కార్యాలయంలో జిల్లా ఇంచార్జి మంత్రి మీడియా ప్రతినిధులకు తెలిపారు.త్వరలో ఖమ్మం జిల్లాకు సంబంధించిన ముగ్గురు మంత్రులతో సంప్రదించి ఒక తేదీ ఖరారు చేసుకుని, జిల్లా సమీక్షా సమావేశం నిర్వహిస్తానని తెలిపారు.అంతకుముందు ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు వాకిటి శ్రీహరిని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లు మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు.

# నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు..

**డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**
**1912 కు ఫోన్ చేస్తే విద్యుత్ సమస్య పరిష్కారం.**
**20 వేల మెగా వాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా చర్యలు..**
**విద్యుత్ అంబులెన్స్ ల ఆవిష్కరణ, విద్యుత్ ఉద్యోగుల హెల్త్ క్యాంపును ప్రారంభించిన డిప్యూటీ సిఎం...**




ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 18 (అక్షరంన్యూస్)

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

బుధవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, టీ.జి. ఎన్.పి.డి. సి.ఎల్. సిఎండి కె. వరుణ్ రెడ్డి లతో కలిసి విద్యుత్ అంబులెన్స్ లను ఆవిష్కరించి, విద్యుత్ ఉద్యోగుల హెల్త్ క్యాంపును ప్రారంభించారు.

ఈ సందర్భంగా లిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి వరదల సమయంలో ఎవరు ఊహించని వేగంతో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేసిన సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యుత్ శాఖలో పారదర్శకత తీసుకొని వచ్చిందని, విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు సమయం కేటాయిస్తామని అన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి విద్యుత్ సరఫరా చాలా కీలకమని, మన దగ్గర నిరంతరాయ విద్యుత్ సరఫరా అన్ని వర్గాలకు అందించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టామని, సాంకేతిక సమస్యలు, వాతావరణ పరిస్థితుల వల్ల విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడినప్పుడు మరమ్మత్తు పనులు చేసే సమయంలో కార్మికులకు ప్రమాదాలు జరగకుండా తప్పని సరిగా భద్రతా చర్యలు పాటించాలని అన్నారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యుత్ శాఖలో పనిచేసే లైన్ మేన్ నుంచి సీఎండి వరకు కోటి రూపాయల ప్రమాద భీమా కల్పించడం జరిగిందని అన్నారు. కే.టి.పి.ఎస్. స్టేజి 7 వరకు, హైడల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు మొత్తం గత ఉమ్మడి రాష్ట్ర హయాంలో ఏర్పాటు చేశామని అన్నారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నూతన విద్యుత్ పాలసీ తీసుకొని వచ్చామని తెలిపారు. 2023 లో 15 వేల మెగావాట్ల విద్యుత్ పీక్ డిమాండ్ ఏర్పడిందని, 2025 మార్చి లో ఇది 17 వేల 162 మెగా వాట్లకు చేరుకున్నప్పటికీ ఎక్కడ విద్యుత్ కోతలు కాకుండా చూసుకున్నామని అన్నారు.

2029-30 నాటికి 26 వేల మెగా వాట్ల, 2034-35 నాటికి 33 వేల 773 మెగా వాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడుతుందని అంచనాతో విద్యుత్ ఉత్పత్తి పెంచేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగంలో 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా చర్యలు



తీసుకుంటున్నామని, లక్ష కోట్ల రూపాయల వరకు ఇప్పటికే సోలార్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు ఎంఓయూ చేసుకున్నామని అన్నారు.

బ్యాటరీ స్టోరేజ్ వంటి నూతన విద్యుత్ ఉత్పత్తి రంగాలను కూడా పరిశీలిస్తున్నా మని అన్నారు. వ్యవసాయ పంప్ సెట్లకు ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం 11 వేల 500 కోట్ల చెల్లిస్తుందని అన్నారు. గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా కోసం ప్రజా ప్రభుత్వం 2293 కోట్లను విద్యుత్ శాఖకు చెల్లించిందని అన్నారు.

ప్రతి సంవత్సరం అన్ని వర్గాలు కలిపి దాదాపు 14 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లించిందని అన్నారు. 1912 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేస్తే విద్యుత్ అంబులెన్స్ వచ్చి మరమ్మత్తు పనులు పూర్తి చేస్తుందని, అంబులెన్స్ లో అవసరమైన సామాగ్రి, ఇంజనీర్, ట్రాన్స్ఫార్మర్ అందుబాటులో ఉంటాయని అన్నారు.

ఈ సందర్భంగా లిరవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,లి సామాన్యుల జీవన ప్రమాణాలు పెరిగేందుకు విద్యుత్ శాఖ పని తీరు కీలకమని అన్నారు.

ప్రజా ప్రభుత్వం ఆకాంక్షలకు అనుగుణంగా విద్యుత్ శాఖ సిబ్బంది వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ఆర్టిసి కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే కోటి రూపాయల బీమా వస్తుందని, విద్యుత్ శాఖలో కూడా ఈ పథకం అమలు అవుతుందని, మిగిలిన శాఖలలోని ఉద్యోగులకు కూడా ఇది అమలు చేయాలని అన్నారు.

లిలిటీ.జి. ఎన్.పి.డి. సి.ఎల్. సిఎండి కె. వరుణ్ రెడ్డి మాట్లాడుతూ,లి గత సంవత్సరం సెప్టెంబర్ లో వచ్చిన వరదల సమయంలో ఖమ్మం సర్కిల్ పరిధిలో 30 కోట్ల రూపాయల మేర నష్టం జరిగిందని, విద్యుత్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన పనిచేసి వారం రోజులలో ప్రతి గ్రామంలో విద్యుత్ సరఫరా పునర్వ్యవస్థీకరించారని తెలిపారు.

ఓవర్ లోడింగ్ సమస్య ఉన్న దగ్గర నూతన లైన్స్, ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసుకున్నామని, వేసవి కాలంలో అత్యధికంగా డిమాండ్ వచ్చినప్పటికీ ఎక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా చేసుకున్నామని అన్నారు.

1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు విద్యుత్ అంబులెన్స్ దోహదపడతాయని, ప్రతి అంబులెన్స్ లో సిబ్బందితో పాటు అడ్వాన్సు టూల్ కిట్ అందుబాటులో ఉంటుందని అన్నారు.

విద్యుత్ సిబ్బందికి కోటి రూపాయల ప్రమాద భీమా అందించడంతో పాటు వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, ప్రతి సిబ్బందికి అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని అన్నారు.

అనంతరం ఎలక్ట్రికల్ సేఫ్టీ టూల్ కిట్లను విద్యుత్ సిబ్బందికి మంత్రి అందజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్.ఈ. ఇనుగుర్తి శ్రీనివాసాచారి, ప్రజా ప్రతినిధులు, విద్యుత్ శాఖ సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన విద్యుత్ సేవలకు రియల్ టైం ఫీడర్ మేనేజ్మెంట్, ఫాల్ట్ పాసెజ్ ఇండికేటర్స్...

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.**
**విద్యుత్ సరఫరా ట్రిప్పు ను త్వరగా గుర్తించి, వెను వెంటనే మరమ్మత్తులు...**
**విద్యుత్ సంస్థల్లో ఆధునిక టెక్నాలజీ వినియోగం.. రాష్ట్ర విద్యుత్ చరిత్రలో కీలక ఘట్టం..**
**మధిర నియోజకవర్గం జానకిపురం సబ్ స్టేషన్ లో ప్రారంభించిన డిప్యూటీ సీఎం..**




ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 18 (అక్షరంన్యూస్)

విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తు సరఫరా, అంతరాయం ఏర్పడితే వెను వెంటనే గుర్తించి మరమ్మత్తులు చేసేందుకు రియల్ టైం ఫీడర్ మేనేజ్మెంట్ సిస్టం (%఍=ఖీమీ%), ఫాల్ట్ పాస్ ఏజ్ ఇండికేటర్స్ (%ఖీ×%) లు ఎంతో ఉపయోగపడతాయని రాష్ట్ర డిప్యూటీ సీఎం, విద్యుత్, ఆర్థిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గం బోనకల్లు మండలం జానకిపురం సబ్ స్టేషన్ లో %=ఖీమీ, ఖీ×% వ్యవస్థలను, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి లతో కలిసి డిప్యూటీ సీఎం ప్రారంభించారు.

ఈ ఆధునిక పరిజ్ఞానాన్ని ఎన్పిడిసిఎల్, ఎస్పీడిసిఎల్ రెండు సంస్థల పరిధిలో అమలు చేయనున్నట్టు తెలిపారు. ఎక్కడ విద్యుత్ సరఫరా నిలిచిపోయిందో కంప్యూటర్ ద్వారా గుర్తిస్తారని, ఎన్పిడిసిఎల్, ఎస్పీడిసిఎల్ కార్యాలయంలోని డాష్ బోర్డు ద్వారా కూడా రాష్ట్రంలో ఎక్కడ విద్యుత్ సమస్య ఏర్పడినా



గుర్తించే అవకాశం ఈ ఆధునిక వ్యవస్థల ద్వారా వీలవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

రియల్ టైం ఫీడర్ మేనేజ్మెంట్ సిస్టం అనేది సబ్ స్టేషన్లలోని ఫీడర్ల పర్యవేక్షణ, నియంత్రణ, రక్షణ మరియు రియల్ టైం ప్రాతిపదికన సమాచారాన్ని తీసుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన ప్రతి సమాచారం కంప్యూటర్ ఆధారితంగా నమోదు అవుతుందని తెలిపారు. ఈ వ్యవస్థ వినియోగదారులకు నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ సరఫరా ఎక్కడైనా విద్యుత్ సరఫరా లో సమస్య ఏర్పడితే విద్యుత్ సిబ్బంది వేను వెంటనే ప్రతిస్పందించేందుకు సహకరిస్తుందని వివరించారు. మొదట రాష్ట్రంలోని 100 సబ్ స్టేషన్లలో ఈ వ్యవస్థకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఇకపోతే మరో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఫాల్ట్ పాసెజ్ ఇండికేటర్ అనేది విద్యుత్తు సరఫరా లో సమస్యను అతి త్వరగా గుర్తించడానికి, ఏ ప్రాంతంలో సమస్య ఏర్పడిందో తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది అన్నారు. ఈ వ్యవస్థ ద్వారా విద్యుత్ సరఫరాలో ఏర్పడిన అంతరాయాన్ని గుర్తించే సమయం గననీయంగా తగ్గుతుందని తెలిపారు. విశ్వసనీయతను మెరుగుపరచడానికి, విద్యుత్ సరఫరాను అతి త్వరగా పునరుద్ధరించడంలో సహాయపడుతుందని తెలిపారు. మొదటి దశలో 25 కిలోమీటర్ల కంటే ఎక్కువ పొడవైన 33కెవి %ఆ% 11కెవి ఫీడర్లలో లోపాలను త్వరగా గుర్తించి సరఫరాను పునరుద్ధరించడానికి 1000 ఎఫ్పిఐ లను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి అమ్మాయి పెళ్లికి ఆర్థిక సహాయం చేసిన ఏరియా వర్క్ షాప్ ఉద్యోగులు, అధికారులు, నాయకులు.

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 18/ అక్షరం న్యూస్ - :**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని, ఏరియా వర్క్ షాప్ నందు ప్రతిసారి లాగే మంచితనానికి మారుపేరుగా నిలిచిన వర్క్ షాప్ ఉద్యోగులు, వర్క్షాప్ హెచ్.ఓ.డి, డీజీఎం, టి. శ్రీకాంత్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని, ఒక పేదింటి అమ్మాయి పెళ్లి కొరకు వర్క్ షాప్ ఉద్యోగులు ఎంతో సహృదయంతో, మంచి మనసుతో వారికి తోచిన ఆర్థిక సహాయం చేయడంతో 17 వేల రూ" జమ చేయడం జరిగింది, ఏరియా వర్క్ షాప్, హెచ్.ఓ.డి, టి.శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్,ఇంజనీర్స్ బి.శంకర్, టి.అనిల్, ఏ ఉపేందర్ బాబు, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి సత్తార్ పాష,మరియు ఖాజా పాషా టర్నర్, సూపర్వైజర్స్, ఉద్యోగులందరి చేతుల మీదుగా జమ చేసిన 17 వేల రూ"లు పెళ్లికూతురు అన్నయ్యకు ఇవ్వడం జరిగింది, వక్తలు మాట్లాడుతూ వర్క్ షాప్ ఉద్యోగులు సామాజిక సేవా కార్యక్రమాలలో పాలు పంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఇంతకు ముందు కూడా అనారోగ్య కారణాలతో కుటుంబ పరిస్థితి బాగా లేనందున వారికి కూడా ఆర్థిక సాయం చేసిన వర్క్షాప్ ఉద్యోగులు ఈ సందర్భంగా వారందరికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులకు, సూపర్వైజర్లకు,నాయకులకు, అధికారులకు, అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియ జేస్తూ, ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియడం జరిగింది.



# నిబంధనల ప్రకారం పకడ్బందీగా గురుకులాల నిర్వహణ...




**డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**
**గ్రామీణ ప్రాంతాలలో నూతన బస్సు రూట్ సర్వీస్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలి.**
**గురుకులాల్లో మంజూరైన సీట్లను పూర్తి స్థాయిలో నింపాలి..**
**ప్రతి గురుకులంలో తప్పనిసరిగా దోమల మెష్ జాలి ఏర్పాటు చేయాలి..**
**గురుకులాలను రెగ్యులర్ గా ఉన్నతాధికారులు తనిఖీ చేయాలి..**
**ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి అధికారులతో వివిధ పథకాలపై రాష్ట్ర బిసి సంక్షేమం, రవాణా శాఖల మంత్రితో కలిసి సమీక్షించిన డిప్యూటీ సిఎం.**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 18 (అక్షరంన్యూస్)

ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పక్కాగా గురుకులాలను నిర్వహించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.బుధవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి అధికారులతో వివిధ పథకాలపై రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి సమీక్షించారు.గురుకులాల నిర్వహణ, స్టడీ సర్కిల్ పని తీరు, గ్రామీణాభివృద్ధి శాఖ, రవాణా శాఖ, విద్యుత్ శాఖ పని తీరు, చేపట్టిన అభివృద్ధి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సంబంధిత అధికారులు వివరించారు. ఈ సందర్భంగా లిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి గురుకులాల పాఠశాలల ప్రారంభం నాటికి పిల్లలకు అవసరమైన పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు పంపిణీ చేయాలని, దీనికి అవసరమైన నిధులు ముందుగానే విడుదల చేయడం జరిగిందని అన్నారు. సరైన వసతులు లేని గురుకులాల భవనాలను అవకాశం ఉన్నచోట ప్రత్యామ్నాయ భవనాలకు మార్చేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.గురుకుల పాఠశాలల్లో పిల్లలకు దోమలు కుట్టి ఇబ్బంది పడటానికి వీలు లేదని, ప్రతి గురుకులంలో పూర్తి స్థాయిలో మెష్ జాలీ లు ఏర్పాటు చేయాలని అన్నారు. హాస్టల్స్ లో అవసరమైన మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని అన్నారు. 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని అన్నారు. కామన్ డైట్ ప్రోగ్రాం సంబంధించి షెడ్యూల్ తప్పనిసరిగా డిస్ ప్లే చేయాలని అన్నారు.

జిల్లాలో కలెక్టర్, అదనపు కలెక్టర్, ఉన్నతాధికారులు, స్థానిక ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు గురుకులాలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని, దీనికి సంబంధించి షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు. గురుకులాల పరిసరాల్లో పండ్ల మొక్కలను పెద్ద స్థాయిలో పెంచాలని, దీనివల్ల పచ్చదనం పెరగడంతో పాటు విద్యార్థులకు కూడా పౌష్టికాహారం అందుతుందని అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో కోటి మొక్కల వరకు పెంచుతున్నామని అన్నారు. ప్రతి మొక్క మీద ప్రభుత్వం కనీసం 300 రూపాయల వరకు ఖర్చు చేస్తుందని, ఒక జిల్లాలో సంవత్సరానికి 300 కోట్లు ఖర్చు చేస్తున్నామని అన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సర్వైవల్ పై శ్రద్ధ పెట్టాలని అన్నారు. గతంలో నాటిన మొక్కలలో ఎన్ని బ్రతికాయో వాస్తవిక రిపోర్ట్ అందించాలని అన్నారు.గురుకులాల భవనాలకు సంబంధించి రెంట్, డైట్ చార్జీల పెండింగ్ బిల్లులు ప్రభుత్వం విడుదల చేస్తుందని, పిల్లలకు నాణ్యమైన విద్య, భోజనం అందేలా అధికారులు పట్టిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు అందించడంతో పాటు అది సౌకర్యవంతంగా ఉండేలా మనం చర్యలు చేపట్టామని, డిమాండ్ ఉన్న రూట్ లలో అదనపు బస్సులు నడపాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నూతన బస్సు రూట్ లను గుర్తించి ప్రతిపాదనలు అందిస్తే నూతన బస్సులు కొనుగోలు చేసి పంపడం జరుగుతుందని అన్నారు.

సమీక్ష లో లిరవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూలి విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో గురుకులాలలో చేపట్టిన చర్యలు, గీత కార్మికులకు కాటమయ్య రక్షక కిట్లను పంపిణీ, వన మహోత్సవం కార్యక్రమంలో తాటి, ఈత ఖర్జూర మొక్కల పెంపకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటివి సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గురుకులాల్లో విద్యా ప్రమాణాలు మరింత మెరుగ్గ పర్చాల్సిన అవసరం ఉందని, ఐఐటి, నీట్ వంటి పరిక్షలలో మంచి ఫలితాలు సాధించేలా శిక్షణ అందించాలని అన్నారు. పెరిగిన డైట్ చార్జీలు వినియోగిస్తూ ప్రభుత్వం సూచించిన కామన్ డైట్ కార్యక్రమం పక్కాగా అమలు చేయాలని అన్నారు.

గురుకులాలో మంజూరైన సీట్లు పూర్తి స్థాయిలో నింపాలని, సొంత భవనాలు లేని గురుకులాలకు అవసరమైన భూమి గుర్తించాలని, ప్రభుత్వం దగ్గర అందుబాటులో ఉన్న నిధుల ప్రకారం నిర్మించడం జరుగుతుందని తెలిపారు.

గ్రామీణ యువతకు ఖమ్మం జిల్లా హెడ్ క్వార్టర్ లో బీసీ స్టడీ సర్కిల్ నందు శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించేలా చూడాలని అన్నారు. హైదరాబాద్ కు రావాల్సిన అవసరం లేకుండా అవసరమైన అన్ని రకాల పుస్తకాలు, శిక్షణ మన ఖమ్మంలో అందించాలని అన్నారు.
ప్రస్తుత సంవత్సరం వన మహోత్సవం కార్యక్రమంలో 81 వేల ఈత మొక్కలు నాటేందుకు పక్కా కార్యాచరణ సిద్ధం చేయాలని, గీత కార్మికుల సోసైటీ లను వీటిలో భాగస్వామ్యం చేయాలని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి రివ్యూ చేస్తూ కాలువల వెంబడి, ఖాళీ ఉన్న ప్రభుత్వ స్థలాల్లో వీటిని పెద్ద ఎత్తున పెంచాలని అన్నారు.
మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన తర్వాత నూతన బస్సు సర్వీసుల కోసం డిమాండ్ వస్తుందని,స్థానిక ఎమ్మెల్యేల నుంచి బస్సు సర్వీసుల ప్రతిపాదనలు తీసుకొని అందించాలని, డిమాండ్ కు అనుగుణంగా అదనపు బస్సులను కేటాయిస్తామని, రాబోయే రోజులలో హైదరాబాద్ కు ఎలక్ట్రిక్ బస్సులు వచ్చే నేపథ్యంలో జిల్లాలకు అదనపు బస్సులు అందుతాయని మంత్రి తెలిపారు.
నగర పరిధిలో పీఎంఈ స్కీం కింద ఎలక్ట్రిక్ బస్సుల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని పరిశీలించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రూరల్ కనెక్టివిటీ బస్సుపై స్టడీ చేసి నూతన రూట్ లను ప్రతిపాదించాలని అన్నారు. లాండ్రీ లకు, దోబి ఘాట్, సెలూన్ లకు విద్యుత్ సరఫరా సజావుగా అందాలని అన్నారు. గురుకులాల పరిధిలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.
ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్త కళా చైర్మన్ నాయుడు సత్యనారాయణ, నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఉమ్మడి జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నం

## – ఆర్జీ 3 జిఎం కొలిపాక నాగేశ్వరరావు –ప్రాతినిధ్య సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 18 అక్షరం న్యూస్:**
ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆర్జీ 3 జిఎం కొలిపాక నాగేశ్వరరావు అన్నారు..రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం అయినటువంటి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ప్రతినిధులతో బుదవారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావుతో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో జి.యం. కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ఉద్యోగుల కోసం విశ్రాంతి గది నిర్మించడం, రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని యోగా మందిరానికి ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటుచేయడం, వ్యాయామశాలలో ఫ్యాన్లు ఏర్పాటు చేయడం, వ్యాయామ పరికరాలను మరమ్మతు చేయించడం, 2024–25 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాన్ని సాధించినందుకు గాను ఏరియా ఉద్యోగులకు మిఠాయి పొట్లాలు ఇవ్వడం, గతంలో మాదిరిగానే ఉద్యోగులకు సి.యం.పి.ఎఫ్. చిట్టీలు అందించడం, అడ్రియాల లాంగ్ వాల్ గనిలో ఉన్న సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ ఉద్యోగులను ఆర్జీ –3 ఏరియాకు పంపించడం, స్టోర్ కీపర్ టెక్నీషియన్, రికార్డు అసిస్టెంట్, ఆఫీస్ అటెండెంట్, ఫ్యూన్ పోస్టులను భర్తీ చేయడం, ఉపరితల గని క్వారీలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు మొబైల్ మరుగుదొడ్లను ఏర్పాటు చేయడం, మహిళా ఉద్యోగుల పిల్లల కోసం ఏర్పాటు చేసినటువంటి శిశు సంరక్షణా కేంద్రంలో పనిచేస్తున్న ఆయాకు పెండింగ్లో ఉన్న జీతం ఇవ్వడం, సెక్యూరిటీ కార్యాలయం, డిస్ట్రిబ్యూషన్ పాయింట్, చెక్ పోస్ట్ లలో కిటికీలు, కుర్చీలు, బెంచీలు ఏర్పాటు చేయడం, రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో పడమర వైపు కాలువ నిర్మించడం, లాంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యం. కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.దఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు సాయికృష్ణ, శ్రీనివాస్ రావు, టి.మల్లిక, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖరబాబు, ఎస్వోటుజియం యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, కాశీవిశ్వేశ్వరరావు, అధికారులు చంద్ర శేఖర్, సునీల్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడికి ఆర్థిక చేయూత



**జఫర్ గడ్, జూన్ 18,అక్షరం న్యూస్:**
జనగామ జిల్లా జఫర్ గడ్ మండలంలోని ఓబులాపూర్ గ్రామానికి చెందిన గౌడ గీత కార్మికుడు దొమ్మాటి శీను గౌడ్ తన కుల వృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో కాలు జారి కింద పడడం జరిగింది. అతనికి ఎడమ రెక్క విరిగి నాలుగు పక్క బొక్కలు విరగటం జరిగింది.వారు పేదరికంలో ఉన్నారని వీరికి సంబంధించిన వివరాలు తెలంగాణ గౌడ సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు గద్దం రాజు గౌడ్,తెలంగాణ గౌడ సంఘం మండల నాయకులు పట్టాపురి విజయ్ గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్ట్ సభ్యులు వెంటనే వారి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా స్థానిక ప్రతినిదులు నాతి గణేష్,బాల్నే రామచంద్రుడు సహకారంతో గద్దం రాజు గౌడ్,పట్టపురి విజయ్ గౌడ్,మూల యాకయ్య గౌడ్,బైరి పవన్ గౌడ్ అందజేశారు.ముందుకి వచ్చి సహాయం చేసినందుకు సంస్థని తెలంగాణ గౌడ సంఘం ప్రతినిధులు గ్రామ గౌడ సంఘం తరపున కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం నాయకులు గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు ఏంపల్లి దర్గయ్య గౌడ్ మొగులగానే సాంబరాజు గౌడ్ పచ్చిమట్ల సమ్మయ్య గౌడ్ వద్లకొండ స్వామి గౌడ్ గిరగాలి రాజు గౌడ్ మొగలిగాని వెంకన్న గౌడ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్యకు ఆసుపత్రిలో డైట్ కాంట్రాక్ట్

## ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్–18 అక్షరం న్యూస్**
చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య కు ఆసుపత్రిలో డైట్ కాంట్రాక్ట్ కేటాయించామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య సభ్యులకు డైట్ కాంట్రాక్ట్ అందించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ , సుల్తానాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ , పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో రోగులకు అవసరమైన ఆహారం సరఫరా చేసేందుకు చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య కు డైట్ కాంట్రాక్టు ఇవ్వడం జరిగిందని, ఈ కాంట్రాక్ట్ 2 సంవత్సరాల పాటు ఉంటుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం రోగులకు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# గౌరెడ్డిపేటలో దొంగల హల్ చల్

## మహిళ మెడలో నుండి మంగళసూత్రం లాక్కెళ్లారు




**పెద్దపల్లి రూరల్ జూన్ 18 అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లాలోని గౌరెడ్డిపేట గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి తర్వాత దొంగలు హల్చల్ చేశారు. గ్రామానికి చెందిన సొన్నాయి టెంకం రామచంద్ర భార్య లక్ష్మి ఇంట్లో నిద్రిస్తుండగా దొంగలు మెడలోని మంగళసూత్రం లాక్కొని వెళ్లారు. అదేవిధంగా గ్రామ శివారులోని పలు ఇళ్లలో చోరీకి యత్నించినట్లు గ్రామస్తులు తెలియజేశారు. అర్ధరాత్రి పూట దొంగలు ( హల్చల్ చేయడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న రూరల్ ఎస్సై మల్లేష్ దర్యాప్తు ప్రారంభించారు.

# కార్మిక ఉపాధి గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వివేక్ వెంకటస్వామి

## – శాలువాలతో సన్మానించిన పెద్దపల్లి కాంగ్రెస్ నేతలు



**పెద్దపల్లి టౌన్ జూన్ 18 అక్షరం న్యూస్**
హైదరాబాదులో సెక్రటేరియట్లో కార్మిక ఉపాధి మరియు గనుల శాఖ మంత్రివర్యులుగా బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామినిపెద్దపల్లి పట్టణంకి చెందిన కాంగ్రెస్ నాయకులు భూషణవేణి రమేష్ గౌడ్ మరియు అక్కపాక నరేష్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అనంతరం శాలువాలతో సన్మానించి బొకేలు అందించారు కాంగ్రెస్ నాయకులు పెద్దపెల్లి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలి

## ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష –అంగన్వాడీ కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణ ప్రాధాన్యత అంశం

## పూర్వ ప్రాథమిక విద్య పకడ్బందీగా అమలు చేయాలి –సంక్షేమ శాఖ పని తీరు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్–18 అక్షరం న్యూస్**
అంగన్వాడీ కేంద్రాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంక్షేమ శాఖ పని తీరు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి అంగన్ వాడి కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టాయిలెట్ లేని అంగన్ వాడి కేంద్రాల జాబితా సిద్ధం చేసి వెంటనే టాయిలెట్స్ నిర్మించాలని, అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడీ టీచర్లు, సహాయకుల సరిగ్గా పనిచేస్తే అంగన్వాడి కేంద్రాలకు ఎక్కువమంది పిల్లలు వస్తారని, పిల్లల హాజరు వివరాలను సూపర్వైజర్లు నిరంతరం మానిటరింగ్ చేయాలని అన్నారు. స్థానిక పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఓ లతో సమన్వయం చేసుకుంటూ అంగన్వాడి సెంటర్ లను శుభ్రం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి అంగన్వాడి సెంటర్ లో అవసరమైన పౌష్టికాహారం నిల్వలు, త్రాగు నీటి సరఫరా చెక్ చేసుకోవాలని అన్నారు. సూపర్ వైజర్లు ప్రతి రోజూ రెండు అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత పాటించడం యొక్క ప్రాముఖ్యత గురించి సిబ్బందికి అవగాహన కల్పించాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు రాబోయే 6 నెలల కాలంలో అక్షరాలు, సంఖ్యల గుర్తింపు, రాయడం వంటి అంశాలలో పురోగతి రావాలని, పూర్వ ప్రాథమిక విద్య గురించి ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. పిల్లల ఎదుగుదల నిరంతం మానిటరింగ్ చేయాలని అన్నారు. బరువు, ఎత్తు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించాలని ఎక్కడ దాచాల్సిన అవసరం లేదని, సరైన రిపోర్ట్ లను అందించాలని అన్నారు.గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు సంబంధిత పౌష్టికాహారం తప్పనిసరిగా అందేలా చూడాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల తల్లిదండ్రులతో ప్రతి నెలా పేరెంట్ టీచర్స్ మీటింగ్ పెట్టి బరువు, ఎత్తు ఎంత ఉంది ,ఎటువంటి పౌష్టిక ఆహారం అందిస్తున్నాం, విద్య ఎలా అందుతుంది వాటి అంశాలను వివరించాలని కలెక్టర్ తెలిపారు.సఖీ సెంటర్ వద్ద సెప్టిక్ ట్యాంక్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లల రికార్డులు పకడ్బందీగా మెయింటైన్ చేయాలని, అంగన్వాడీ తర్వాత వారు ప్రభుత్వ పాఠశాలలో చేరేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# నిర్దేశిత గడువు లోగా హై లెవెల్ వంతెన నిర్మాణం పనులు పూర్తి చేయాలి

## ..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## అప్రోచ్ రోడ్డు నుంచి మెయిన్ రోడ్డు వరకు ఏడు కోట్ల రూపాయలతో నూతనంగా రోడ్డు వేసేందుకు ప్రణాళికలు

## మానేరు నది వద్ద ఎట్టి పరిస్థితుల్లో ఇసుక తీయవద్దు

## మానేరు వాగు పై హై లెవెల్ వంతెన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే తో కలిసి శంకుస్థాపన చేసిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి జూన్–18 అక్షరం న్యూస్**
నిర్దేశిత గడువు లోగా హై లెవెల్ వంతెన నిర్మాణం పనులు పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.బుధవారం ఓదెల మండలం లోని రూపు నారాయణపేట గ్రామం వద్ద మానేరు వాగు పై 80 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన హై లెవెల్ వంతెన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మానేరు వాగు పై హై లెవెల్ వంతెన 80 కోట్లతో ప్రభుత్వం చేపట్టి పనులు ప్రారంభించిన సందర్భంగా స్థానిక ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వంతెన ప్రాముఖ్యత దృష్ట్యా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ గుత్తేదారులకు సూచించారు. వంతెన నిర్మాణ పనులను సంబంధిత ఈఈ రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, నిర్దేశిత గడువు లోగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. 940 మీటర్ల మేర బ్రిడ్జి నిర్మాణం, 2 కిలోమీటర్ల వరకు అప్రోచ్ రోడ్డు పనులు జరగనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అప్రోచ్ రోడ్డు నుంచి మెయిన్ రోడ్డు కు 3 కిలోమీటర్ల మేర గ్యాప్ ఉందని, ఇక్కడ కూడా రోడ్డు వేసేందుకు 7 కోట్ల రూపాయలతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసే లోపు సంబంధిత రోడ్డు సిద్ధం చేస్తామని అన్నారు. రోడ్డు విస్తరణ, అప్రోచ్ రోడ్డు నిర్మాణం పనులకు అవసరమైన భూమి త్వరగా సేకరించేందుకు స్థానిక రైతులు సహకరించాలని, ప్రజల సహకారం ఉంటే వేగవంతంగా పనులు పూర్తి చేయడానికి సాధ్యం అవుతుందని అన్నారు. లిలిపెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ,లి ఓదెల మండల ప్రజల చిరకాల ఆకాంక్ష రూపు నారాయణపేట వద్ద మానేరు నది పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రజా ప్రభుత్వం ప్రారంభించనుందని అన్నారు. 40 గ్రామాల ప్రజలకు ఈ వంతెన చాలా ఉపయోగ పడుతుందని, వరంగల్ వెళ్లేందుకు 20 కిలో మీటర్ల దూరం తగ్గిపోతుందని, అత్యంత ప్రాధాన్యత అంశంగా ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని పరిగణించాలని అన్నారు. ప్రజలకు లాభం జరుగుతుందో ఆలోచించి కలెక్టర్ అద్భుతం గా పని చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఓదెల ప్రాంతం చివరి ఆయకట్టు ప్రాంతమని, సాగు నీరు అందదని అన్నారు. ఇసుక రీచ్ లో నుంచి ఎట్టి పరిస్థితుల్లో ఇసుక తీసెందుకు అనుమతించవద్దని అన్నారు. రూపు నారాయణపేట రీచ్ తప్ప గతంలో మిగిలిన అన్ని రీచ్ లలో ఇసుక తీశారని, ఇసుక తీసిన చోట పొలాలు ఎండి పోయాయని మా దగ్గర ఎండి పోలేదని అన్నారు. ప్రజలలో చైతన్యం రావాలని, మన ప్రాంతం సాగునీరు త్రాగు నీటికి ఇబ్బందే లేకుండా ఉండాలంటే ఇసుక తీసుకుని వెళ్ళవద్దని అన్నారు. సన్న వడ్లకు వానాకాలంలో 1100 కోట్ల బోనస్ వేస్తే ఒక పెద్దపల్లి నియోజకవర్గానికి మాత్రమే 60 కోట్ల బోనస్ ప్రభుత్వం చెల్లించిందని, యాసంగి లో మరో 31 కోట్ల రూపాయలు త్వరలో జమ అవుతాయని అన్నారు. గతంలో దసరా వరకు వడ్ల పైసలు జమ కాకపోయేవని, నేడు 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప,ఆర్.అండ్.బి ఈ. ఈ .భావ్ సింగ్, తహసిల్దార్ ధీరజ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..



# ఆరోగ్య శిబిరాలను సందర్శించిన వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**పెద్దపల్లి టౌన్ జూన్ 18 అక్షరం న్యూస్**



సాయి సేవా సమితి ఎన్టిపిసి రామగుండంలో నిర్వహించిన సమగ్ర ఆరోగ్య శిబిరాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి వంద రోజులు సమగ్ర ఆరోగ్య శిబిరాల నిర్వహణ లో భాగంగా బుధవారం రోజున సాయి సేవా సమితి ఎన్టిపిసి రామగుండంలో నిర్వహించిన సమగ్ర ఆరోగ్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి సందర్శించారు ఈ సమగ్ర ఆరోగ్య శిబిరంలో 63 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు వీరికి వివిద ఆరోగ్య పరీక్షలు అనగా దయాబెటిస్ బి.పి. హిమోగ్లోబిన్, ర్యాండమ్ బ్లడ్ శాంపిల్ పరీక్షలు మరియు క్షయ వ్యాది నిర్దారణకు స్పూటమ్ పరీక్షలు, ఎక్స్ రే కూడా నిర్వహించారు వీటితో పాటు పురుషులు మరియు స్త్రీలకు సోకే జననేంద్రియాల అంటువ్యాదులు తెల్లబట్ట అయ్యేవారికి కూడా పరీక్షలు నిర్వహించారు అవసరమైన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ఆరోగ్య పరమైన జాగ్రత్తలు తెలియజేశారు ఈ శిబిరంలు మీ గ్రామంలో గాని వార్డులో గాని ఏర్పాటు చేసినపుడు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమములో డా ఆర్ రాజమౌళి ప్రోగ్రాం అధికారి డా. సాధిక్ పాషా, ఆరోగ్య అధికారి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రామగుండం నాగ భూషణం ఎం పిఎచ్ఈఓ ,రవి ఐసిటిసి. కౌన్సిలర్, సమ్మయ్య హెల్త్ అసిస్టెంట్ ల్యాబ్ టెక్నీషియన్లు మరియు ఇతర సిబ్బంది పాల్గోన్నారు

# మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత

## పెద్దపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్ ఉప్పు రాజు



**పెద్దపల్లి టౌన్ జూన్ 18 అక్షరం న్యూస్**

పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ పాఠశాల ప్రగతినగర్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మొక్కలు నాటారు పెద్దపల్లి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు గవర్నమెంట్ అసిస్టెంట్ ప్లీడర్ డర్ ఏజిపి మాజీ కౌన్సిలర్ ఉప్పు రాజు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం ఆహ్వానం మేరకు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం చాలా ఆనందంగా ఉందన్నారు ఇప్పుడున్న వాతావరణ కాలుష్యాన్ని అరికట్టాలన్నా ప్రాణ వాయువు కావాలన్నా మొక్కలు నాటడం తప్పనిసరిగా మనందరి బాధ్యత అన్నారు ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా మన పాఠశాలలో ఇంటి ఆవరణలో వార్డులలో మొక్కలు నాటాలని కోరారు మొక్కల పెంపకం తోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమన్నారు భవిష్యత్తు తరాల కోసం పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు ఆనాడు అశోక చక్రవర్తి మొక్కలను పెంచి పర్యావరణాన్ని పచ్చదనాన్ని ఎంతో అభివృద్ధి పరిచారని అందువల్లే ఆ మహనీయుడి పేరు చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు మరొకసారి ఇంతటి మహోన్నతమైన కార్యక్రమానికి ఆహ్వానించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎలువాక సరిత మరియు పాఠశాల సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు మరియు ప్రజలు పాల్గొన్నారు

# డబల్ బెడ్రూం లబ్ధిదారులు మున్సిపల్ కార్యాలయంలో జిరాక్స్ అందించాలి

## విద్యుత్ అధికారులతో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

**పెద్దపల్లి టౌన్ జూన్ 18 అక్షరం న్యూస్**




డబల్ బెడ్ రూంల ఇంటి నంబర్లు మరియు విద్యుత్ మీటర్ల పై మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ టీజీఎన్పీడీసీఎల్ విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లి మరియు రాంపల్లి డబల్ బెడ్ రూంల లబ్ధిదారులకు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు మరియు జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్లకు ఇంటి నంబర్లు మరియు విద్యుత్ మీటర్లు ఇచ్చుటకు తేదీ 19-06-2026 నుండి 21-06-2025 వరకు మూడురోజుల పాటు పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో విద్యుత్ శాఖ వారి సమన్వయంతో స్పెషల్ కౌంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని కావున లబ్ధిదారులు వారి వెంట కావాల్సిన జిరాక్స్ పత్రాలు తీసుకరావలని అన్నారు లబ్ధిదారులు తీసుకురావాల్సిన జిరాక్స్ కాపీలు ప్రతి లబ్ధిదారుడు 2 సెట్లు తీసుకురావాలని డబల్ బెడ్ రూమ్ ప్రొసీడింగ్ పట్టా కాగితం లబ్ధిదారుని ఆధార్ కార్డ్ రేషన్ కార్డ్ అప్లికేషన్ ఫారం 2 పాస్ ఫోటోలు ఎస్సి మరియు ఎస్టీ వారు వారి కుల ధ్రువీకరణ పత్రాలు తీసుకురావాలని ఒకవేళ అందుబాటులో లేని వారు 23-06-2025 సోమవారం నుండి ఇంటి నంబర్ల కొరకు మున్సిపల్ కార్యాలయంలో విద్యుత్ మీటర్ల కొరకై విద్యుత్ శాఖ కార్యాలయంలో సంప్రదించగలరని అన్నారు ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మున్సిపల్ ఏఈ సతీష్ విద్యుత్ శాఖ అధికారులు ఏడిఈ డి.రాజ్ కుమార్ ఏఈలు సిహెచ్.శ్రీనివాస్ డి.జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్ట్ కు సన్మానం..

## కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జనార్దన్ రెడ్డి



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జూన్ 18 అక్షరం న్యూస్:**

ఇటీవల జరిగిన పెద్దపల్లి వర్కింగ్ జర్నలిస్టు ల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన బాల శివప్రసాద్ ను బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గూడెపు జనార్దన్ రెడ్డి బుధవారం శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించారు. ఆయన వెంట బిజెపి నాయకులు కాల్వ రాధాకృష్ణారెడ్డి, ముల్కోజు వెంకటేశ్వర్లు, రాగుల రాజ్ కుమార్ ,ఎండి రఫీ, అల్లంల రాజయ్య, శివ తదితరులు న్నారు.

# ప్రో-యాక్టివ్ పోలీసింగ్‌ను పటిష్టంగా అమలు చేయాలి

**...రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 18 అక్షరం న్యూస్**



ప్రో-యాక్టివ్ పోలీసింగ్ను పటిష్టంగా అమలు చేయడం ద్వారా నేరాలు జరగక ముందే అడ్డుకట్ట వేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పెద్దపల్లి జోన్ పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు పుష్పగుచ్చా లను అందజేసి స్వాగతం పలికారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ....పోలీస్ స్టేషన్లలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. తరచుగా నేరాలకు పాల్పడే వారి నేరచరిత్ర ఆధారంగా రౌడీషీట్, సస్పెక్ట్ షీట్లతో పాటు పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రో-యాక్టివ్ పోలీసింగ్ను పటిష్టంగా అమలు చేయడం ద్వారా నేరాలు జరగక ముందే అడ్డుకట్ట వేయాలని సూచించారు. రాత్రి వేళల్లో వాహనతనిఖీలు ముమ్మరం చేయాలని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, హాట్ స్పాట్లను గుర్తించి ఇతర ప్రభుత్వ శాఖ ల అధికారుల తో కలసి రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని సీపీ సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గట్టుగానే పోలీసులు నీజాయితీ తో పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. అలాగే పెద్దపల్లి సీఐ ఆఫీస్ తనిఖీ లో భాగంగా అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నేరా పరిశోధన దర్యాప్తు లో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని, నేరాలు నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

చివరగా పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో సీపీ వెంట ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ఎస్.ఐ లక్ష్మణ్ రావు తో పాటు, సిసి హరీష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రెస్క్యూ సూపరింటెండెంటుకి సన్మానం




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 18 అక్షరం న్యూస్:**

రామగుండం రెస్క్యూ సూపరింటెండెంటు గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గంటా రాజేందర్ రెడ్డి ని బుధవారం ఆర్జీ 3 ఐ ఎన్ టి యు సి ( ఏ ఆర్ టి పి ) రెసిడెన్షియల్ కమిటీ మెంబరు బత్తుల రమేష్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెస్క్యూ స్టేషన్ ఇన్స్ట్రక్టర్ నరసింహమూర్తి , బ్రిగేడ్ మెంబర్స్ జక్కుల కిషన్ రావు మరియు ఆక్టివ్ రెస్క్యూ ట్రైనుడు పర్సన్స్ బుద్ధా శ్రీనివాస్, తోకల సమ్మయ్య,జాడి మోహన్,సాయికుమార్,ప్రశాంత్,ఎండీ రసూల్, వెంకటేశ్వర్లు, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# దేవాలయ వార్షికోత్సవ ఆహ్వానము



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),జూన్ 18,అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ పట్టణం లోనీ స్వప్న కాలనీలో త్రిమూర్తి స్వరూపంగా కొలువుదీరి, భక్తుల కోరికలను నెరవేర్చే అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, సద్గురు సాయినాధుడి దేవాలయ 16వ వార్షికోత్సవము సందర్భంగా జూన్ 20 తేదీ శుక్రవారం రోజున వేద మూర్తులు ఉప్పరమల్యాల లక్ష్మణ శర్మ, గూడ రమేష్ శర్మల నిర్వహణలో ఉదయం 7-గంటల నుండి గణపతి పూజా, పుణ్యాహవచనము, అఖండ దీపారాధన, యోగిని వాస్తు క్షేత్రపాలక నవగ్రహా సర్వతోభద్ర మండప దేవతాహ్వానము, అగ్ని ప్రతిష్ట, రుద్ర పంచసూక్త హవనములు, బలిహరణము, పూర్ణాహుతి, విశేష ఫల పంచామృత అభిషేకం, హారతి, మంత్రపుష్పం, ఆశీర్వచనం, తీర్థ ప్రసాదం అనంతరం భక్తులకు అన్న వితరణ కార్యక్రమం జరుపబడునని ఆలయ కమిటీ చైర్మన్ ఒక ప్రకటన లో తెలిపారు.సాయంత్రం 7 గంటలకు భక్తుల సమక్షంలో సాయినాధుని పల్లకి సేవ అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించబడునని ఈ కార్యక్రమంలో పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు, సమస్త సాయి భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించడంతో పాటు దేవాలయ నిర్వహణ, అభివృద్ధికి సహకరిచి సాయినాధుని కృపకు పాత్రులు కావాలని తమ ప్రకటన లో కోరారు.

# ఆరోగ్యశ్రీ బకాయిలను విడుదల చేయాలి..

## యువమోర్చా మండల అధ్యక్షులు దిలీప్

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జూన్ 18 అక్షరం న్యూస్:**



ఆరోగ్యశ్రీ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని బిజెపి యువమోర్చ మండల అధ్యక్షుడు పూరెల్ల దిలీప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్ద మొత్తంలో బకాయిలు ఉన్నాయంటూ ఆరోగ్యశ్రీ కార్డులను ప్రైవేటు హాస్పటల్ అనుమతించడం లేదని తెలిపారు. విద్యార్థుల ఫీజు రీయంబర్సు మేంటు బకాయిలను చెల్లింపులు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను గాలికి వదిలేసిందని విమర్శించారు

# సాయి సేవా సమితి, సమగ్ర ఆరోగ్య శిబిరాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వంద రోజులు సమగ్ర ఆరోగ్య శిబిరాల నిర్వహణ లో భాగంగా బుధవారం ఎన్టిపిసి సాయి సేవా సమితి లో నిర్వహించిన సమగ్ర ఆరోగ్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి సందర్శించారు.ఈ సమగ్ర ఆరోగ్య శిబిరంలో 63 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వీరికి వివిద ఆరోగ్య పరీక్షలు అనగా డయాబెటిస్, బి.పి., హిమోగ్లోబిన్, ర్యాండమ్ బ్లడ్ శాంపిల్ పరీక్షలు మరియు క్షయ వ్యాది నిర్ధారణకు స్పూటమ్ పరీక్షలు, ఎక్స్ రే కూడా నిర్వహించారు. వీటితో పాటు పురుషులు మరియు స్త్రీలకు సోకే జననేంద్రియాల అంటువ్యాదులు, తెల్లబట్ట అయ్యేవారికి కూడా పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ఆరోగ్య పరమైన జాగ్రత్తలు తెలియ జేశారు.ఈ ఈ శిబిరం గ్రామంలో గాని, వార్డులో గాని ఏర్పాటు చేసినపుడు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ప్రసన్నకుమారి ప్రజలను కోరారు.ఈ కార్యక్రమములో డా . ఆర్ రాజమౌళి ప్రోగ్రాం అధికారి , డా. సాధిక్ పాషా, ఆరోగ్య అధికారి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రామగుండం , నాగ భూషణం ఎం పి ఎచ్ ఈ ఓ , రవి ఐ. సి. టి. సి. కౌన్సిలర్, సమ్మయ్య హెల్త్ అసిస్టెంట్, ల్యాబ్ టెక్నీషియన్లు మరియు ఇతర సిబ్బంది పాల్గోన్నారు.

# మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన గడ్డం వివేక్ ను అభినందించిన ఐ ఎన్ టి యు సి నేతలు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

హైదరాబాదు సెక్రటేరియట్లో బుధవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు మైనింగ్ శాఖ నూతన మంత్రిగా పదవి బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా మంత్రివర్యులు గడ్డం వివేక వెంకటస్వామి ని ఆల్ ఇండియా ఐఎన్టీయూసీ సీనియర్ సెక్రటరీ మరియు స్టేట్ వైస్ ప్రెసిడెంట్ , సీనియర్ కార్మిక నాయకుడు బాబర్ సలీం పాషా నేతృత్వంలో రాష్ట్ర ఐఎన్టియుసి పక్షాన కలసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలుతెలిపారు. బాబర్ సలీం పాషా ఆయనను శాలువాలతో సత్కరించారు. అనంతరం పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీని కూడా కలిసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఆల్ ఇండియా ఐ ఎన్ టి యు సి మరియు తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి , నేషనల్ ఐఎన్టీయూసీ సెక్రటరీ మరియు మున్సిపల్ సహకార్ సాంగ్ జంట నగరాల అధ్యక్షులు ఆదిల్ షరీఫ్ , తెలంగాణ స్టేట్ ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ యాదవ్ , తెలంగాణ స్టేట్ ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ నాగన్న గౌడ్ , తెలంగాణ స్టేట్ ఐఎన్టీయూసీ సెక్రెటరీ , పెద్దపల్లి జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు భూ మల్ల చందర్ మరియు తదితర రాష్ట్రస్థాయి ఐఎన్టియుసి నాయకులు పాల్గొన్నారు.

# వార్షిక తనిఖీలలో పెద్దపల్లి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఆఫీస్ తనిఖీ

## ప్రోయాక్టివ్ పోలీసింగ్ ను పటిష్టంగా అమలు చేయాలి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**పెద్దపల్లి టౌన్ జూన్ 18 అక్షరం న్యూస్**

ప్రోయాక్టివ్ పోలీసింగ్ను పటిష్టంగా అమలు చేయడం ద్వారా నేరాలు జరగక ముందే అడ్డుకట్ట వేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం పెద్దపల్లి జోన్ పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు పుష్పగుచ్ఛ లను అందజేసి స్వాగతం పలికారు ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడారు ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు అలాగే పెండింగ్ కేసులు నిందితుల అరెస్ట్ రౌడీ షీటర్ల వివరాలు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు తరచుగా నేరాలకు పాల్పడే వారి నేరచరిత్ర ఆధారంగా రౌడీషీట్ సస్పెక్ట్ షీట్లతో పాటు పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు ప్రో-యాక్టివ్ పోలీసింగ్ను పటిష్టంగా అమలు చేయడం ద్వారా నేరాలు జరగక ముందే అడ్డుకట్ట వేయాలని సూచించారు రాత్రి వేళల్లో వాహనతనిఖీలు ముమ్మరం చేయాలని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హాట్ స్పాట్లను గుర్తించి ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో కలసి రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని సీపీ సూచించారు పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు నిజాయితీ తో పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు అలాగే పెద్దపల్లి సీఐ ఆఫీస్ తనిఖీ లో భాగంగా అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారుద.

నేరా పరిశోధన దర్యాప్తు లో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని నేరాలు నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు చివరగా పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు ఈ తనిఖీల్లో ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ఎస్.ఐ లక్ష్మణ్ రావు తో పాటు, సిసి హరీష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రామగుండం మండలంలో 89 లక్షల రైతు భరోసా పెట్టుబడి సాయం జమ

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం మండల పరిధిలోని రైతులకు ఈరోజు వరకు 1603 మంది రైతు లకు 89 లక్షల 98 వేల రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమచేయడం జరిగిందని వ్యవసాయ అధికారి కె పకాష్ తెలిపారు. తదుపరి విడతలో 195 మంది రైతులకు 46 లక్షల రూపాయలు జమచేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు.

# నీట్ లో...ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి సన్మానం...



**జ్యోతి నగర్ ఎన్టీపిసి జూన్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి పర్మినెంట్ టౌన్షిప్ లోని సెయింట్ క్లేర్ పాఠశాల పూర్వ విద్యార్థిని నీట్ లో ఉత్తర తెలంగాణలో నాలుగవ ర్యాంకు, రాష్ట్రస్థాయి ఎం సెట్ లో 48 ర్యాంకు సాధించిన కుమంది రిషిక శర్మను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఫాదర్ ఏ డోమినిక్ బుధవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా విద్యను అభ్యసించినప్పుడే ఉన్నతమైన ఫలితాలను సాధించగలరని అన్నారు. ప్రత్యేక శిక్షణ ఏమి తీసుకోకుండానే ఖమ్మంలోని సాధారణ కళాశాలలో చదివి మా నాన్న 2020లో కరోనాతో చనిపోయారని నా తల్లి భబితా కుమారి ప్రోత్సాహం సెయింట్ క్లేర్ పాఠశాల విద్యాభ్యాసించడం వలన నేను ఈ ఫలితాలను సాధించానని విద్యార్థిని రిషిక శర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటి హాలు, గ్రంథాలయాన్ని అందుబాటులోకి తెండి

## -ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవీ.రావు



**రామగిరి, (పెద్దపెల్లి జిల్లా) జూన్ 18 అక్షరం న్యూస్:**

పోతనకాలనిలో కార్మికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మించిన వివిధ సముదాయాలా భవనాలను తక్షణమే ప్రారంభించి అందుబాటులోకి తేవాలని ఏఐటియూసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవీ.రావు సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. బుధవారం పోతన కాలనీలో సింగరేణి నిర్మించిన కమ్యూనిటీ హాల్, గ్రంథాలయ భవనాలను ఆయన సెంటర్ సెక్రెటరీ జూపాక రామచందర్, ఆర్జి త్రీ బ్రాంచ్ సెక్రటరీ ఎంఆర్సిరెడ్డి వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి కిరణ్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోతనకాలనీ, అన్ని సౌలభ్యాలు గల ఎనిమిదో కాలనీకి దూరంగా ఉండటంతో ఇక్కడ నివాసముండే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు వివాహాలు, శుభకార్యాలు వంటి సామూహిక కార్యక్రమాల నిర్వహణకు సరైన వేదిక కోసం ఎదురుచూస్తున్నారని, పోతనకాలనిలో కమ్యూనిటీ హాల్ గ్రంథాలయ భవనాల సముదాయలను నిర్మించిన సింగరేణి యాజమాన్యానికి యూనియన్ తరపున, ఉద్యోగుల తరపున ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కానీ ఇప్పటి వరకూ దీనిని ప్రారంభించకపోవడం బాధాకరమనీ, కావున వీటిని త్వరితగతిన ప్రారంభించి వినియోగానికి అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పోతనకాలనిలో ఎంతోకాలం క్రితమే నిర్మించిన గ్రంథాలయం ఇప్పటికీ వినియోగంలోకి తీసుకురాకపోవడం దురదృష్టకరమని వారు అభిప్రాయపడ్డారు. కార్మికులు, వారి పిల్లలు చదువునకు ఉపయోగపడే ఈ గ్రంథాలయాన్ని యాజమాన్యం ప్రత్యేక దృష్టితో ప్రారంభించి అందరికీ ఉపయోగపడేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. వారి వెంట ఫిట్ సెక్రటరీ ఇప్ప గంగాధర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ కేత శ్రీనివాస్, గూడ శ్రీనివాస్ కే మల్లేష్ బ్రాంచ్ ఆర్గనైజర్ నామిని సంతోష్ బ్రాంచ్ ఆర్గనైట్ సెక్రెటరీ కిరణ్ కుమార్ రంజిత్ కుమార్ శంకర్ మహేందర్ ప్రసాద్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా ముదిరాజ్ కులస్తుల పెద్దమ్మ తల్లి, పోచమ్మ బోనాలు.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) జూన్18,అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి పూసాల లో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి, పోచమ్మ బోనాలు, బుధవారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అద్యక్షులు గుర్రాల మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మ తల్లికి మహిళలు తలపై బోనం పాలు, పెరుగు, బెల్లం వంటి వాటితో చేసిన నైవేద్యం పెట్టుకొని, డప్పు చప్పుళ్ల, నడుమ నైవేద్యాలతో బోనం ఎత్తుకొని శివసత్తుల పూనకాల మధ్య పురవీధుల గుండా అమ్మవారి ఆలయానికి చేరుకొని మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం అద్యక్షులు గుర్రాల మల్లేశం మాట్లాడుతూ ప్రతి ఏటా పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీ గా వస్తుందన్నారు. అలాగే ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడి ప్రజలందరూ పాడిపంటలతో సంతోషంగా ఉండాలని కోరినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు చొప్పరి శ్రీనివాస్, కార్యదర్శి కంకణాల సతీష్, మాజీ వార్డు కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, డైరెక్టర్లు సనవేణి లక్ష్మయ్య, కంకణాల కనకయ్య, భూత గడ్డ కనకయ్య, ఉస్తేం లక్ష్మీనారాయణ, కంకణాల శ్రీనివాస్, పోచవేని రవి, మాజీ ఎం.పీ.టీ.సీ. కంకణాల ఆశాలు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యక్షులు ఉస్థె%శీ% రవి, పదమూడవ వార్డు ఇంచార్జి కాంగ్రెస్ నాయకులు సిద్ధ తిరుపతి, గుర్రాల కిరణ్, ఉస్తేం శ్రీనివాస్ మహిళలు యువతి యువకులు ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భారత జాతీయ కార్మిక సంఘాల కాంగ్రెస్

## – అంతర్జాతీయ కార్మిక సంస్థ సంయుక్త యువత శిక్షణ శిబిరం తొలి రోజు విజయవంతం

## “యువతే భవిష్యత్తు కార్మిక ఉద్యమానికి ప్రాణవాయువు” – జి. సంజీవ రెడ్డి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**





భారత జాతీయ కార్మిక సంఘాల కాంగ్రెస్ (భా.జా.కా.స.) మరియు అంతర్జాతీయ కార్మిక సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న రెండు రోజుల “యువ కార్మిక సంఘాల శిక్షణ శిబిరం” 2025 జూన్ 18న హైదరాబాద్లోని సెంట్రల్ పార్క్ హెూటల్లో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి. సంజీవ రెడ్డి మాట్లాడుతూ –“ఉద్యోగ భద్రత, సముచిత వేతనాలు, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం కార్మిక సంఘాలు నిరంతరం పోరాడుతున్నాయి. ఇవి కేవలం సమస్యల పరిష్కార వేదికలే కాక సమాజ నిర్మాణంలో కీలక శక్తులుగా మారాయి. ఈ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత ముందుకు రావాలి” అని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ“టెక్నాలజీ మార్పులు, వాతావరణ మార్పులు, తాత్కాలిక ఉద్యోగాల పెరుగుదల వంటి సవాళ్లను ఎదుర్కొనాలంటే కొత్త తరం నాయకత్వం అవసరం. ఈ నేపథ్యంలో యువతకు కార్మిక సంఘాల శిక్షణ చాలా అవసరం” అన్నారు. ప్రత్యేక అతిథులుగా భా.జా.కా.స. జాతీయ ఉపాధ్యక్షుడు మరియు అంతర్జాతీయ కార్మిక సంస్థ పాలక మండలి సభ్యుడు సత్యజీత్ రెడ్డి, అంతర్జాతీయ సంస్థ ప్రతినిధులు ఏరియల్ బీ క్యాస్ట్రో, యూకి ఒస్తూజీ, భారత మజ్దూర్ సంఘం జాతీయ కార్యదర్శి సుదర్శన్ రావు, భా.జా.కా.స. జాతీయ కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్ యాదవ్ తదితరులు కీలక సందేశాలు అందించారు. దేశం నలుమూలల నుండి వచ్చిన 50 మందికి పైగా యువ కార్మిక నాయకులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఉద్యోగ స్థిరత, నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ వేదికలపై కార్మిక హక్కులు, కూలీల దుర్వినియోగ నివారణ వంటి అంశాలపై చర్చలు జరిగాయి. శిబిరంలోని ప్రధాన అంశాలు:యువతకు కార్మిక సంఘాల నాయకత్వ శిక్షణసామాజిక చర్చలు మరియు అనేక వర్గాలతో పరస్పర సమన్వయంపై అవగాహనసుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో కార్మికుల పాత్రపై చర్చ డిజిటల్ యుగంలో కార్మిక హక్కుల పరిరక్షణపై అవగాహనఈ సందర్భంగా భా.జా.కా.స. మరియు అంతర్జాతీయ కార్మిక సంస్థ సంయుక్తంగా యువ నాయకత్వ అభివృద్ధి, సామాజిక రక్షణ, డిజిటల్ కార్మిక వేదికలపై విధానాల శిక్షణ, మహిళా కార్మికుల శక్తీకరణ వంటి అంశాలపై ప్రణాళికా ప్రాజెక్టులను రూపొందించనున్నట్లు ప్రకటించాయి.

# టియుడబ్ల్యూజె జిల్లా ఉపాధ్యక్షులు శివప్రసాద్ కు సన్మానం



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా జూన్ 18 అక్షరం న్యూస్:**

మండల సూర్య దినపత్రికలో పనిచేస్తున్న బాలే శివప్రసాద్ ఇటీవల జరిగిన వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ పెద్దపల్లి జిల్లా ఎన్నికల్లో జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం అందరికీ తెలిసిన విషయమే కాగా బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి శివప్రసాద్ ను శాలువాతో సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పొన్నమ నేని దేవేందర్ రావు, బంగారు రమేష్, గాజనవేన సదయ్య, మంద వెంకన్న ,ఆడేపు రాజు, ఓరుగంటి కొమురయ్య గౌడ్, అరెల్లి రమేష్, మొగిలి సదానందం ,పొట్యాల మొండయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు , మార్కెట్ డైరెక్టర్లు ఎనగంటి రవి, రామచంద్రం, శ్రావణ్ ,సంపత్, మల్లారెడ్డి, భూమిరెడ్డి పాల్గొన్నారు.



# బిజినెస్




## పన్ను చెల్లింపుదార్లకు అలర్ట్.. ఎల్‌టీసీజీ రూ.1.25 లక్షల లోపు ఉంటే

మీరు పన్ను చెల్లిస్తుంటారా? షేర్లు అమ్మితే లాభాలు వచ్చాయా? అయితే, మీకో గుడ్ న్యూస్! రూ. 1.25 లక్షల లోపు లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ (ఎల్‌టీసీజీ.. షేర్లు, వంటివి విక్రయించగా వచ్చిన లాభం) ఉన్న వారు ఇకపై ఐటీఆర్-1 (సహజ్) లేదా ఐటీఆర్-4 (సుగమ్) ద్వారా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్నులు దాఖలు చేయొచ్చని సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ (సీబీడీటీ) తాజాగా వెల్లడించింది. ఇప్పటివరకూ ఎల్‌టీజీసీ ఎంత స్వల్పంగా ఉన్నా పన్నుచెల్లింపుదార్లు సంక్లిష్టమైన ఐటీఆర్-2 ద్వారా రిటర్నులు దాఖలు చేయాల్సి వచ్చేది. దీంతో, చిన్న మదుపర్లు, జీతాలు పొందే ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఇక వార్షిక ఆదాయం 50 లక్షల లోపు ఉన్నవారికి మాత్రమే ఈ మినహాయింపు వర్తిస్తుందని సీబీటీటీ పేర్కొంది. సెక్షన్ 112ఏ పరిధిలోని ఎల్‌టీసీజీ అంటే.. ఈక్విటీ షేర్లు, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్, బిజినెస్ ట్రస్ట్ యూనిట్స్, ఇతరత్రా విక్రయాలపై వచ్చిన లాభాలకే ఇది వర్తిస్తుందని వెల్లడించింది. సీబీటీటీ ప్రకటన ప్రకారం, ఎల్‌టీసీజీ రూ. 1.25 లక్షల కంటే ఎక్కువ ఉంటే ఎప్పటిలాగే ఐటీఆర్-2 లేదా ఐటీఆర్-3 రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది. స్వల్పకాలిక క్యాపిటల్ గెయిన్స్, స్థిరాస్థుల అమ్మకం ద్వారా లాభాలు, గతేడాడి నష్టాలను క్యారీ ఫార్వర్డ్ చేసిన సందర్భాల్లోనూ యథాప్రకారం మునుపటి పద్ధతిలోనే ఐటీఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ నిర్ణయంతో చిన్న మదుపర్లు, ఉద్యోగులకు మేలు చేకూరనుంది. ఐటీఆర్ ఫైలింగ్ సులభతరం కానుంది.



## దిగొచ్చిన పసిడి..

బంగారం.. భారతీయ సంప్రదాయంలో ఒక భాగం. పండగలు, పెళ్లిళ్లకు ఎంతో కొంత పసిడి కొనుగోలు చేయడం మనోళ్ల ఆనవాయితీ. ఒక దశలో భారీగా పెరిగి ఒక లక్ష రూపాయలకు దగ్గరలో చేరుకున్న పసిడి ధరలు క్రమంగా తగ్గుముఖం పట్టాయి. గురువారం ఒక్క రోజు తులం బంగారం రూ. 2,300 తగ్గింది.

బంగారం ధరలు గురువారం భారీగా తగ్గాయి ఒక్క రోజులోనే తులం బంగారం రూ. 2,300 తగ్గింది. మార్కెట్‌లో 24 క్యారెట్ల బంగారం రూ. 95,700 ఉండగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 87,750గా ఉంది. ఇక కిలో వెండి దర రూ. 99,900 పలుకుతోంది. బంగారం ధరలు ఒక దశలో భారీగా పెరిగి ఒక లక్ష రూపాయలకు దగ్గరలో చేరుకుంది. అక్కడ నుంచి తగ్గుముఖం పట్టింది. బంగారం ధరలు తగ్గడానికి ప్రధానంగా అంతర్జాతీయంగా ఉన్నటువంటి పరిస్థితులు కారణంగా చెప్పవచ్చు. దీనికి తోడు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసినటువంటి ప్రకటన కారణంగా స్టాక్ మార్కెట్స్ పాజిటివ్‌గా స్పందిస్తున్నాయి. చైనాతో వాణిజ్య చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని ఇటీవల డోనాల్డ్ ట్రంప్ ప్రకటన చేసిన విషయం తెలిసిందే. అలాగే ఇతర దేశాలతో కూడా సంప్రదింపులు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కారణంగా బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితులు ఇలాగే కొనసాగినట్లయితే బంగారం ధరలు భారీగా తగ్గే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. డాలర్ విలువ పెరిగే కొద్దీ బంగారం ధర భారీగా తగ్గుతుందని కూడా సూచన చేస్తున్నారు.

కొనుగోళ్లలో అదే జోరు...కాగా అక్షయ తృతీయ రోజున పసిడికి డిమాండ్ తగ్గలేదు. బుధవారం (ఏప్రిల్ 30) బంగారం కొనుగోళ్లు భారీగానే జరిగాయి. అక్షయ తృతీయ రోజున బంగారం కొనుగోలు చేస్తే మంచి జరుగుతుందని భావిస్తారు. అందుకే మార్కెట్లో అధిక ధరలు ఉన్నప్పటికీ కొనుగోళ్లు ఏ మాత్రం తగ్గలేదు. గత ఏడాది కాలంలో బంగారం ధరలు వేగంగా పెరుగుతూ ప్రస్తుతం తులం బంగారం రూ.లక్షకు చేరువలో ఉంది. అయినప్పటికీ, ఈ అక్షయ తృతీయ నాడు బంగారం, వెండి కొనుగోళ్లు చురుగ్గానే సాగాయని ఆభరణాల వర్తకులు చెబుతున్నారు. విక్రయాల పరిమాణం మాత్రం గత ఏడాదిలాగే 20 టన్నుల స్థాయిలో ఉండవచ్చని అసోసియేషన్ ఛైర్మన్ రాజేశ్ రోక్డే అన్నారు. బంగారం స్వచ్ఛమైనదా కాదా, ఇలా చెక్ చేయండి.. బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) హాల్ మార్కులను ఇస్తుంది. 24 క్యారెట్ల బంగారం 99.9 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారంలో రాగి, వెండి, జింక్ వంటి 9% ఇతర లోహాలను కలిపి ఆభరణాలు తయారు చేస్తారు. 22 క్యారెట్ల బంగారం 0.916 స్వచ్ఛతను కలిగి ఉండాలి (22/24 = 0.916). 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999 అని, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958 అని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916 అని, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది. 24 క్యారెట్ల బంగారంలో ఎలాంటి కల్తీ ఉండదు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## బాధ్యతల్లో బందీ!



కార్పొరేట్ సంస్థల విజయాల్లో మహిళా నాయకులు కీలకపాత్ర పోషిస్తున్నారు. అదే సమయంలో.. వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో మాత్రం వెనకబడి పోతున్నారు. నాయకత్వ బాధ్యతల్లో ఉన్న మహిళలు.. ఆ విధుల్లో బందీలుగా మారుతున్నారు. అనేక మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. ఈ విషయాలను పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. సంస్థల అభివృద్ధి కోసం కృషిచేస్తున్నవారి శ్రేయస్సును కార్పొరేట్ సంస్థలు గాలికి వదిలేస్తున్నాయని విమర్శిస్తున్నాయి.

కార్పొరేట్ సంస్థలను విజయతీరాలకు చేర్చాలంటే ఎన్నో అడ్డంకులను అధిగమించాలి. మరెన్నో సవాళ్లను ఎదుర్కోవాలి. ఈక్రమంలో నాయకత్వ స్థానాల్లో కీలకంగా ఉన్న మహిళలు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారట. ఈ సమస్య కంటికి కనిపించకుండా.. చాపకింది నీరులా విస్తరిస్తున్నదట. ఫలితంగా, లేడీబాస్‌లు ఎక్కువగా బర్న్ అవుట్ అవుతున్నారు. ఈ సంక్షోభం.. భవిష్యత్తులో తీవ్రమైన దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉన్నదని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం.. మహిళలు ద్విపాత్రాభినయం చేయడమేనని చెబుతున్నారు. నాయకత్వ స్థానాల్లో ఉన్న మహిళలు.. వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడంతోపాటు ఊపిరి సలపని పనులతో సతమతం అవుతుంటారు. అదే సమయంలో ఇంటి బాధ్యతలను కూడా నిర్వహిస్తుంటారు. ఇక పురుషులతో పోలిస్తే.. మహిళా నాయకులపైనే అధిక అంచనాలు ఉంటున్నాయి. ఈ కారణం కూడా వారిపై ఒత్తిడిని పెంచుతున్నదని ప్రముఖ కన్సల్టింగ్ సంస్థలు నిర్వహించిన అధ్యయనాల్లో తేల్చాయి. ఉన్నత స్థానాల్లో ఉండే పురుషుల్లో 31శాతం మంది మెంటల్లీ బర్న్ అవుట్ అవుతుండగా.. మహిళల వాటా 43 శాతం ఉన్నదని వెల్లడిస్తున్నాయి. పెద్దస్థాయిలో పని ఒత్తిడిని ఎదుర్కొంటున్న మహిళల్లో హృద్రోగాలు వచ్చే అవకాశం 50% ఎక్కువగా ఉన్నదని తేలింది. ఆందోళన, నిరాశలో కూరుకుపోయే ప్రమాదం పురుషులతో పోలిస్తే.. 1.6 రెట్లు ఎక్కువట. అధిక ఒత్తిడితో పనిచేసే మహిళల్లో నిద్రలేమి, జీవక్రియలు మందగించడం, రోగ నిరోధక వ్యవస్థ పనితీరు కూడా తగ్గే అవకాశం ఎక్కువగా ఉంటుంది. బర్న్ అవుట్స్.. రక్తపోటు, మధుమేహం ప్రమాదాన్ని పెంచుతాయని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ కూడా హెచ్చరిస్తున్నది. అయితే.. మహిళా నాయకుల్లో ఈ వర్క్ ఓవర్‌లోడ్, బర్న్ అవుట్‌ను పరిష్కరించడం కేవలం వ్యక్తిగత బాధ్యత కాదనీ, నేరుగా ఎదుర్కోవాల్సిన సంస్థాగత సవాలు అని అంటున్నారు మానసిక నిపుణులు. కార్పొరేట్ కంపెనీలు తమ మహిళా నాయకుల ఆరోగ్యం, శ్రేయస్సును కాపాడటానికి విశ్వసనీయ వ్యూహాలను అభివృద్ధి చేయాలని సూచిస్తున్నారు. సౌకర్యవంతమైన పని వసతులు, మానసిక ఆరోగ్య వనరులు, నిర్మాణాత్మక మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహించాలని చెబుతున్నారు. చివరగా.. వ్యాపారంలో విజయం సాధించాలంటే.. దానికి నాయకత్వం వహించేవారి ఆరోగ్యంపైనా శ్రద్ధ చూపాలి. అందులోనూ మహిళలపై మరింత ఎక్కువ ఫోకస్ పెట్టాలి. వారి ఆరోగ్యం, మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యతనిచ్చే సంస్థలు.. అగ్రశ్రేణి ప్రతిభను నిలుపుకోవడంతోపాటు మరింత స్థిరమైన అభివృద్ధిని సాధిస్తాయని నిపుణులు చెప్పుకొస్తున్నారు.



## నడకే దివ్యౌషధం

జీవనశైలిలో మార్పులు, శారీరక శ్రమ తగ్గడం వల్ల.. హృద్రోగ బాధితులు పెరుగుతున్నారు. 30 ఏండ్లకే గుండె జబ్బులను స్వాగతిస్తున్నారు. ఇలాంటివారు సరైన జీవనశైలిని పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా, నడకను దినచర్యలో భాగం చేసుకుంటే.. హృదయం తేలికపడుతుందని అంటున్నారు. రోజూ కనీసం అరగంట వాకింగ్ చేస్తే.. ఆరోగ్యాన్ని నియంత్రణలో ఉంచుకోవచ్చని చెబుతున్నారు. గుండె జబ్బు వచ్చిందంటే.. వ్యాయామానికి దూరం అవుతుంటారు. కేవలం మందులు, ఆహారంలో జాగ్రత్తలతోనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అనుకుంటారు. వ్యాయామం చేస్తే గుండెపై భారం పడుతుందనీ, ఇట్టే అలసిపోతామని అనుకుంటారు. కానీ, హృద్రోగులకు నడకకు మించిన వ్యాయామం లేదు. మందులు, ఆహారంతోపాటు రోజూ అరగంట నడక వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. మొదటి ఐదు నిమిషాలు చాలా నెమ్మదిగా నడవాలి. దీంతో వ్యాయాయానికి శరీరం సిద్ధమవుతుంది. నిదానంగా వేగాన్ని పెంచుకుంటూ పోవాలి. మళ్లీ వేగాన్ని నెమ్మదిగా తగ్గించుకుంటూ రావాలి. అలాకాకుండా ఒకేసారి నడక వేగాన్ని తగ్గిస్తే.. తలతిరగడం లాంటి సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంటుంది. ఎక్కువ వేగంతో తక్కువ దూరం నడవడం కన్నా.. తక్కువ వేగంతో ఎక్కువ దూరం నడిస్తే మంచి ఫలితం ఉంటుంది. కడుపు నిండా తిన్న తర్వాత వాకింగ్ చేయడం అంతమంచిది కాదు. నడక వల్ల గుండె వేగంతోపాటు శ్వాసరేటు క్రమబద్ధంగా పెరుగుతుంది. రక్తంలో ఆక్సిజన్ స్థాయులూ పెరిగి.. గుండె, ఊపిరితిత్తులు బలోపేతం అవుతాయి. రోజూ అరగంట నడవడం వల్ల రక్తపోటు తగ్గడంతోపాటు, రక్తంలో గ్లూకోజ్ అదుపులో ఉంటుంది. కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కండరాల సామర్థ్యం మెరుగవుతుంది.

## పెసర ఉప్మా బైట్స్

పెసర ఉప్మా బైట్స్ కోసం పెసలు, బియ్యం కలిపి రెండు గంటల పాటు నానబెట్టుకోవాలి. తర్వాత పచ్చిమిరప, అల్లం, జీలకర్ర, కొద్దిగా ఉప్పు వేసి గ్రైండ్ చేసి పక్కకు పెట్టుకోవాలి.



పెసర ఉప్మా బైట్స్

కావలసిన పదార్థాలు

ఉప్మారవ్వ: కప్పు

పెసర్లు: రెండు కప్పు

బియ్యం: అరకప్పు

జీలకర్ర: పావు స్పూను

అల్లం : చిన్న ముక్క

పచ్చిమిరపకాయలు: రెండు

పోపు గింజలు: స్పూను

నూనె: టేబుల్ స్పూను

ఉప్పు: తగినంత

తయారీ విధానం

పెసర ఉప్మా బైట్స్ కోసం పెసలు, బియ్యం కలిపి రెండు గంటల పాటు నానబెట్టుకోవాలి. తర్వాత పచ్చిమిరప, అల్లం, జీలకర్ర, కొద్దిగా ఉప్పు వేసి గ్రైండ్ చేసి పక్కకు పెట్టుకోవాలి. పొయ్యి మీద చిన్న గిన్నె పెట్టి అందులో నూనె వేసి కాగాక పోపు గింజలు వేయాలి. అందులో రెండున్నర కప్పుల నీళ్లు పోసి, ఉప్మాకు తగినంత ఉప్పు వేసి ఉప్మారవ్వ పోసి ఉండలు కట్టకుండా కలపాలి. ఉడికిన తర్వాత దించేయాలి. ఇది కాస్త జారుడుగా ఉంటే మేలు. ఇప్పుడు పొయ్యి మీద పెనం పెట్టి పెసరపిండి అట్టు పోసి, ఉప్మా దాని మీద పల్చగా రాయాలి. తీసిన తర్వాత రోల్‌లాగా గుండ్రంగా చుట్టి, రెండు అంగుళాల ముక్కలుగా కోసి మరోసారి పెనం మీద రెండు వైపులా వేయించాలి. చట్నీతో సర్వ్ చేస్తే టిఫిన్ పెసరట్టు కాస్తా స్నాక్ పెసర ఉప్మా అయిపోతుంది!

## పవర్ హౌస్ గడ్డం నుంచి గోదావరి నది వరకు సర్వీస్ రోడ్డు ఏర్పాటుకు అందరూ సహకరించాలి

**ఎన్టిపిసి లో పర్యటించిన రామగుండం ఎమ్మెల్యే**





జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం నియోజకవర్గం పునర్నిర్మానానికి అందరూ సహకరించాలని రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కోరారు. బుధవారం సాయంత్రం ఆయన ఎన్టిపిసి కృష్ణ నగర్, శాలపల్లి రోడ్డు సందర్శించారు. బజాజ్ చేత షో రూమ్ నుంచి శాలపల్లి వరకు నిర్మించే రోడ్డును పరిశీలించారు. గోడ పక్కన నిర్మించుకున్న చిన్న చిన్న దుకాణాల వారిని గోడ లోపలికి స్థలం చూపిస్తానని అన్నారు. రాజీవ్ రహదారి పక్కన ఎన్టిపిసి ఏరియాలో ముందుకు వచ్చిన షాపులు వెనక్కి జరుపుకోవాలని మున్సిపల్ అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అద్భుతమైన రామగుండం నిర్మాణానికి అందరూ సహకరించాలని పూర్వ వైభవం తీసుకొస్తానని అన్నారు. ఇప్పటికే రామగుండం నియోజకవర్గం లో రోడ్లు డ్రైనేజీ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలోకార్పోరేషన్ అధికారులు ఈఈ రామన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆసిఫ్ పాషా కొలిపాక సుజాత మడిపల్లి మల్లేష్కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముహమ్మద్ రహీమ్, మహమ్మద్ అబ్దుల్లా,పెండ్యాల మహేష్ ముస్తాఫ గట్ల రమేష్ వెంకట్ రెడ్డి అబ్దుల్లా మెరుగు తిరుపతి సిరబోయిన్ శంకర్ రుద్రభట్ల సత్యనారాయణ రమేష్ భరత్ గౌడ్ ఐఎఫ్టియు నాయకులు చిలుక శంకర్ స్థానికులు విక్రమ్ సింహ రావ్ కాంట్రాక్టర్ మహేందర్ గౌడ్ అబ్బాస్ సమ్మిరెడ్డి వల్లాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**ఎల్ఎండి ఎస్సై కదిరె శ్రీకాంత్ గౌడ్**



కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 18 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని జ్యోతిభా పూలే బిసి సంక్షేమ వసతిగృహా పాఠశాలలో జిల్లా పోలీస్ కమిషనర్ సూచనల మేరకు బుధవారం స్థానిక ఎస్సై కదిరె శ్రీకాంత్ గౌడ్ విద్యార్థులకు గంజాయి నిర్మూలనపై అవగాహన కల్పించారు.చాలామంది యువత గంజాయి మత్తులో పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, గంజాయి నిర్మూలనలో యువత పాత్ర కీలకమని సూచిస్తూ ఎవరైనా గంజాయి సేవించినా, అమ్మినట్లు కనిపించినా పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో సమావేశమైన కట్ల రంగారావు...



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 18 /వైరా (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు ఈరోజు ఉదయం వారి నివాసం లో సమావేశమయ్యారు. ముందుగా టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా కట్ల రంగారావు కి అవకాశం కల్పించినందుకు డిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా కట్ల రంగారావుకు అవకాశం కల్పించడం సరేనా నిర్ణయమని గత 30 సంవత్సరాలుగా పార్టీ కోసం ఎంతో కృషి చేస్తున్నారని గతంలో ఇరువురు ఎన్ ఎస్ యు ఐ, యువజన కాంగ్రెస్ లో పనిచేసిన అనుభవాలు పంచుకున్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో మెజార్టీ స్థానాల్లో పార్టీ విజయం సాధించినందుకు కృషి చేయాలని ఆయన రంగారావు తెలియజేశారు.

# ఘనంగా పెనుగొండ ఉపేందర్ రావు సరిత దంపతుల వివాహ వార్షికోత్సవం...







**నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ వితరణ..**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 18/ వైరా (అక్షరంన్యూస్)

వైరా లయన్స్ క్లబ్, వాసవి క్లబ్ వైభవం ఆధ్వర్యంలో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు సరిత దంపతుల పెళ్లిరోజు వేడుకలు వైరా సాయి మందిరంలో బుధవారం ఘనంగా జరిగినవి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ కాపామురళీకృష్ణ చేతుల మీదుగా వైరా మండలం తాటిపూడి గ్రామానికి చెందిన కాంపెల్లి శిరీషకు కుట్టుమిషన్ను సభ్యుల సమక్షంలో అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ జీవన ఉపాధి కోసం సహాయం చేయడంలో సభ్యులు ముందుకు రావాలని వారి కుటుంబ పోషణకు చేయూతను అందించాలని ఈ సందర్భంగా తెలిపారు పెళ్లిరోజు సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన శిరీష కు కుట్టు మిషన్ అందించటం మంచి సేవా కార్యక్రమని అన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ సభ్యుల మధ్య పెనుగొండ ఉపేంద్రరావును ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు, లయన్స్ క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు ఏడు నూతల బుచ్చి రామారావు లయన్స్ క్లబ్ సభ్యులు చెరుకూరు శ్రీనివాసరావు కట్ల సురేష్, గద్దె నీరజ, తాటికొండ రాము, మరియు వాసవి క్లబ్ అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు కార్యదర్శి. గుండేల రవికుమార్, కోశాధికారి మైలవరపు శ్రీనివాసరావు, జిల్లా




అధికారి గ్రంధి ప్రవీణ్ కుమార్, మిట్టపల్లి రాఘవరావు, మిట్టపల్లి శ్రీనివాసరావు, అనుమోలు భాస్కరరావు, కోణతం రాజారావు తదితరులు పాల్గొని పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జి. జె. సి. ప్రిన్సిపాల్ యల్. నవీన జ్యోతిని కలిసిన హ్యూమన్ రైట్స్ సొసైటీ టీమ్...

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 18 /వైరా (అక్షరంన్యూస్)

వైరా :వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నవీన జ్యోతి ని హ్యూమన్ రైట్స్ సొసైటీ బృందం మర్యాదపూర్వకముగా కలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మాట్లాడుతూ ఈ సొసైటీలో ప్రతి సభ్యుడు వారి వారి వృత్తులను వారు చేసుకుంటూ సామాజిక దృక్పథంతో కొంత సమయాన్ని మానవ హక్కులను ప్రచారం చేయడానికి స్వచ్ఛందంగా కేటాయిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ కళాశాలలో చదువుచున్న విద్యార్థులకు విద్యా హక్కు చట్టం, డ్రగ్స్, మైనర్ డ్రైవింగ్, బాల్య వివాహాలు మొదలుగు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని ఆమెకు తెలియజేసారు. ఇప్పటి వరకు చేసిన కార్యక్రమాల ఆల్బమ్ ను చూపించి, మాకు సహకరించాలని కోరారు. ప్రిన్సిపాల్ నవీన జ్యోతి మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ సొసైటీ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో అడ్మిషన్స్ పెంచేందుకు మీ వంతు కర్తవ్యంగా కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవీన జ్యోతి, అధ్యాపకులు సురేష్ బాబు, హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిల్లిముంత వెంకటేశ్వరరావు, రాష్ట్ర కన్వీనర్ కువ్వారపు విజయరావు, వైరా మండల అధ్యక్షురాలు బుడిగి సునీత,




కొణిజర్ల మండల అధ్యక్షులు కొమ్ము భద్రయ్య, తల్లాడ మండల అధ్యక్షులు ఆదూరి బాబురావు, సొసైటీ సలహాదారులు ఆదూరి రవి మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

హ్యూమన్ రైట్స్ సొసైటీ రివ్యూ మీటింగ్‌లి :

అనంతరం హ్యూమన్ రైట్స్ సొసైటీ కార్యాలయములో రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో గత కార్యక్రమాల ద్వారా పొందిన ఉత్సాహంతో భవిష్యత్ కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళికలు వేసుకోవడం జరిగింది.

ఈ సమావేశం లో హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం, కో ఫౌండర్ ఆదూరి మణి, జాతీయ అధ్యక్షులు, లీగల్ అడ్వైజర్ ఐ. మహేంద్రనాధ్, రాష్ట్ర అధ్యక్షులు మోదుగు వినోద్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిల్లిముంత వెంకటేశ్వరరావు, రాష్ట్ర కన్వీనర్ కువ్వారపు విజయరావు, వైరా మండల అధ్యక్షురాలు బుడిగి సునీత, కొణిజర్ల మండల అధ్యక్షులు కొమ్ము భద్రయ్య, తల్లాడ మండల అధ్యక్షులు ఆదూరి బాబురావు, సొసైటీ సలహాదారులు ఆదూరి రవి తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత పోలీసు అధికారులకు గుండె , నాడీ వైద్య నిపుణుల ఉచిత వైద్య శిబిరం ....





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 18 (అక్షరంన్యూస్)

ఖమ్మంలోని స్తంభాద్రి హాస్పిటల్ లోబుధవారం విశ్రాంత పోలీసు అధికారులకు ఆ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణల ఆధ్వర్యంలో గుండె మరియు నాడీ వ్యవస్థ సంబంధిత ఉచిత వైద్య శిబిరం నిర్వహించినారు. ఈ శిబిరములో ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజ మరియు నాడీ వ్యవస్థ నిపుణులు డాక్టర్ గట్టినేని సురేష్ పాల్గొని విశ్రాంత పోలీసు అధికారులకు ఉచిత పరీక్షలు నిర్వహించి వైద్యము చేశారు. వారు మాట్లాడుతూ గుండె మరియు నాడీ వ్యవస్థల విషయాలలో జాగ్రత్తగా ఉండాలని మారిన జీవన శైలి, అలవాట్ల వల్ల ప్రస్తుతం వయస్సు, లింగభేదంతో సంబంధం లేకుండా చాలామందిలో గుండె మరియు నాడీ సంబంధిత సమస్యలు ఎక్కువవుతున్నాయని, అందువల్ల మధుమేహాన్ని అధిక రక్తపోటు మరియు బరువును అదుపులో ఉంచుకోవాలని, ఒత్తిడికి దూరంగా ఉండాలని ధూమపానం, మద్యం సేవించరాదని కనీసం అరగంట నడక సాధన లేదా యోగా చేయాలని విశ్రాంత పోలీసు అధికారులకు వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ పేర్ల హర్ష తేజని మరియు డాక్టర్ గట్టినేని సురేష్ ను సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణలు అభినందించి పుష్పగుచ్చాలు అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు బి నాగేశ్వరరావు, హాస్పిటల్ పిఆర్ఓ ఇషాక్ పాషా మరియు విశ్రాంత పోలీస్ అధికారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# టెక్నాలజీతో విద్యుత్ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్న భట్టి విక్రమార్క..






హర్షం వ్యక్తం చేసిన బీపీ నాయక్..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 18/ వైరా (అక్షరంన్యూస్)

రాష్ట్ర విద్యుత్ పంపిణీ వ్యవస్థలో సరికొత్త టెక్నాలజీతో గణనీయమైన మార్పులు తీసుకొచ్చిన ఉప ముఖ్యమంత్రి విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క కి కాంగ్రెస్ నేత బీపీ నాయక్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ సంస్థలో ఆధునిక టెక్నాలజీ వినియోగంతో రాష్ట్ర విద్యుత్ చరిత్రలో ఇది మరో కీలక ఘట్టమని అన్నారు.మధిర నియోజకవర్గం బోనకల్ మండలం జానకీపురం సబ్‌స్టేషన్‌లో ఫాల్ట్ పాసేజ్ ఇండికేటర్స్ మరియు రియల్ టైమ్ ఫీడర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి భట్టి విక్రమార్క ప్రారంభించారు.

ఈ వ్యవస్థలు టిజి ఎన్ పిడిసిఎల్ మరియుటిజీ ఎస్ ఎస్ పిడిసిఎల్ వంటి విద్యుత్ సంస్థలలో ఆధునిక సాంకేతికతను అవలంబించి, విద్యుత్ సరఫరా, వినియోగం



మరియు డౌన్‌టైమ్ సమస్యలను రియల్ టైమ్‌లో పర్యవేక్షించడానికి ఉపయోగపడతాయని బీపీ నాయక్ తెలిపారు.ట్రాన్స్‌మిషన్ లైన్‌ల హెల్త్ చెక్ మరియు పనితీరును రియల్ టైమ్‌లో పర్యవేక్షించేందుకు అధునాతన బాట్‌లను, అలాగే ఆటోమేటిక్ డిటెక్షన్ సిస్టమ్‌లను ఉపయోగిస్తున్నారు. ఇవి ఫీడర్‌లోని దెబ్బతిన్న లేదా తప్పిదంగా ఉన్న భాగాలను స్వయంచాలకంగా గుర్తించి, వేగవంతమైన మరమ్మత్తులకు దోహదపడతాయని ఆయన వివరించారు. ఈ సాంకేతిక మార్పులు విద్యుత్ వ్యవస్థను పటిష్టం చేస్తున్నాయని, రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని బీపీ నాయక్ ఆకాంక్షించారు.ఈ సాంకేతిక ఆవిష్కరణలు రాష్ట్ర విద్యుత్ శాఖలో సమర్థవంతమైన సరఫరా మరియు నిర్వహణకు దోహదపడుతున్నాయని, భట్టి విక్రమార్క నాయకత్వంలోనే ఈ మార్పులు సాధ్యమయ్యాయని బీపీ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా బిఆర్ఎస్ యువజన నేత జన్మదిన వేడుకలు

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జూన్:18

రఘునాథపల్లి మండలంలోని కోదూరు గ్రామ బిఆర్ఎస్ యువజన నాయకులు కందాల రాజు గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా బిఆర్ఎస్ యువజన కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రాజు గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో రాజు గౌడ్ ప్రజా సేవలో మరిన్ని పదవులు పొందాలని వారు ఆక్షించారు. ఈ కార్యక్రమంలో కోదూరు గ్రామ మాజీ సర్పంచ్ మడకంటి కర్ణాకర్, దుబ్బాక అజిత్ కుమార్ గౌడ్, కాందాల సతీష్ గౌడ్, మహమ్మద్, పంగ నాగరాజు మస్తాన్ పాషా, నవీన్, అడ్డు, దాసరి నాగరాజు, అనిల్, అజయ్, ఉమేందర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# తిమ్మక్కపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపనకి హాజరైన జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 18 (అక్షరంన్యూస్)

తిరుమలాయపాలెం మండల పరిధిలోని తిమ్మక్కపేట గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ హాజరయ్యారు , వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు ముందుగా ఫస్ట్ విడతలో పేదలలో బహు పేదవాళ్లకు ఇస్తున్నామని అలాగే రెండో విడతలో అర్హత కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని దీనికోసం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామంలో త్వరగా ఇందిరమ్మ ఇల్లు త్వరగా పూర్తయ్యేటట్టు చర్యలు తీసుకుంటున్నారని లబ్ధిదారులు అధైర్య పడవద్దని బ్రతక లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని అన్నారు. అనంతరం నూతనంగా ప్రారంభించబోయే ఇళ్లకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో



తిరుమలాయపాలెం మండలం ఎంపీడీవో షేక్ సిలర్ మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్ మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ పత్తి నాగేశ్వరరావు గుగ్గిల అంబేద్కర్ షేక్ సైదుద్దీన్ మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# 80 కోట్ల తో మానేరు. పై వంతెనకు నిర్మాణానికి కలెక్టర్ తో కలిసి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు





ఓదెల/ పెద్దపల్లి జూన్ 18 (అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని రూపు నారాయణపేట గ్రామంలోని తాటి వనంలో రూపు నారాయణపేట. విలాసాగర్ మధ్య మానేరు వాగుపై దాదాపు 80 కోట్ల నిధులతో హై లెవెల్ వంతెన నిర్మాణం కోసం కలెక్టర్ తో కలిసి బుధవారం భూమి పూజ చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ వంతెన తమ చిరకాల ఆకాంక్ష అని దీనివల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యం కలుగుతుందని అన్నారు ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి కోయ శ్రీహర్ష మాట్లాడుతూ నిర్దేశిత గడువులోగా వంతెన నిర్మాణం పనులు పూర్తి చేయాలని వంతెన రోడ్డు నుంచి మెయిన్ రోడ్డు వరకు ఏడు కోట్ల రూపాయలతో నూతనంగా రోడ్డు వేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు వంతెన నిర్మాణ పనులు సంబంధించి ఈ ఈ రెగ్యులేట రీ మానిటరింగ్ చేయాలని నిర్దేశిస్తే కడుపులోగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు 940 మీటర్ల మేర బ్రిడ్జి నిర్మాణం రెండు కిలోమీటర్ల వరకు అప్రోచ్ రోడ్ పనులు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు మెయిన్ రోడ్డుకు మూడు కిలోమీటర్ల మేర గ్యాప్ ఉందని ఇక్కడ కూడా రోడ్డు వేసేందుకు ఏడు కోట్లు రూపాయలతో ప్రణాళిక సిద్ధం చేస్తామని అన్నారు బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తిచేసే లోపు సంబంధిత రోడ్డు సిద్ధం చేస్తామని అన్నారు కాకుంటే రోడ్డు విస్తరణ అప్రోచ్ రోడ్డు నిర్మాణం పనులకు అవసరమైన భూమి త్వరగా సేకరించేందుకు స్థానిక రైతులు సహకరించాలని ప్రజలు సహకారం ఉంటే వేగవంత పనులు పూర్తి చేయడానికి సాధ్యమవుతుందని అన్నారు

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప ఆర్ అండ్ బి ఈ భగత్ సింగ్ తాసిల్దార్ దిరాజ్ కుమార్ ఎంపీడీవో జీ తిరుపతి ఎంపీవో షబ్బీర్ భాష మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మండల యూత్ అధ్యక్షుడు సిరిసేటి రాహుల్ గౌడ్ పడాల రాజు నాయకులు ఆకుల మహేందర్ అంకం రమేష్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపు నారాయణ గుండేటి ఐలయ్య యాదవ్ కంబాల కొమురయ్య రెడ్డి రజనీకాంత్ వివిధ గ్రామాల ఎంపిటిసిలు మండల పార్టీ అధ్యక్షులు వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రైతన్నకి అండగా నిలిచినా కాంగ్రెస్ ప్రభుత్వం

**మహిళా కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి లక్ష్మీ**

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్),జూన్18:

చిన్న, సన్నకారు రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా పథకం లో భాగంగా పంట పెట్టుబడి సాయం అందిస్తు బ్యాంకు ఖాతా లో జమ చేయడం హర్షనీయమని జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి లక్ష్మీ ప్రభాకర్ అన్నారు.


బుధవారం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకి కట్టుబడి రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించినందుకు జిల్లా రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోందని వారు అన్నారు. భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న బియ్యం పంపిణీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న వడ్లకు 500 బోనస్,రైతు భరోసా, బీసీ ఎస్సీ ఎస్టీలకు రుణాలు, నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ వంటి అభివృద్ధి కార్యక్రమలు చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు ఎన్నటికి మరువరని వారు అన్నారు.రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గ్రామానికి తీసుకువెళ్లి ప్రజలకు వివరించి స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్త చాటాలని వారు నాయకులకు సూచించారు

## తెలంగాణ కళాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూన్ 18: తెలంగాణ లో జానపద కళాకారులను ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహిస్తుందని గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారు జోడు రాంబాబు, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డిలు అన్నారు బుధవారం మండలంలోని నిడిగొండ గ్రామంలో బోనాల కోలాటం మహిళా కోలాటం శిక్షణ ముగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు, తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , ఇంతటి గొప్ప కార్యక్రమానికి అవకాశం ఇచ్చినటువంటి తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ శ్రీ మామిడి హరికృష్ణ మా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి కళాకారునికి అండదండగా ఉంటానని తెలంగాణ ప్రభుత్వం చే అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మి, మహమ్మద్ ఆబాస్, లింగాజి, ఊర సంపత్.జిల్లా ప్రధాన కార్యదర్శి జీడికంటి శ్రీనివాస్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఎండి షహనాభి జిల్లా నాయకులు కాసర్ల రమేష్ శంకర్ రాజు కోలాట మాస్టర్, జిల్లా నాయకులు ఊర శివ మారెపాక కుమారస్వామి. అండాలు యాదలక్ష్మి, స్వర్ణ రేణుక రజిత కవిత మంజుల అనిత సోమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## బనకచర్ల"పై ప్రత్యేక సమావేశానికి హాజరైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి..




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 18 (అక్షరంన్యూస్)

ఏపీ చేపడుతున్న గోదావరి- బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును తీవ్రంగా ప్రతిఘటించాలనే ఉద్దేశంతో.. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సచివాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. గోదావరి ట్రిబ్యునల్ తీర్పుతోపాటు రాష్ట్ర పునర్విభజన చట్ట నిబంధనలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ.. అధికార, విపక్ష ఎంపీలతో కలిసి చర్చించారు.

## ఈతకెళ్లి విద్యార్థిని మృతి

మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూన్ 18(అక్షరం న్యూస్)



మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం లోని కాటినగర్ గ్రామానికి చెందిన మూతి నరేష్ యశోద దంపతుల ఏకైక కుమార్తె శ్రావణి వయస్సు (12) తన స్నేహితులతో కలిసి కోమట్లగూడెం పెద్ద చెరువు లోకి ఈతకు వెళ్లి అక్కడిక్కడే మృతి చెందారు నెల రోజుల క్రితం రెవెన్యూ అధికారుల అండతో జెసిపి చెరువు లో పూడిక తీయడంతో చెరువు లో గుంతలు ఏర్పడి నెల రోజుల క్రితం కురిసిన వర్షాలకు గుంతలు లో నీరు నీడంతో ఈతకు వెళ్లి అక్కడిక్కడే మృతి చెందింది గంగారం మండల కేంద్రము లోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏడవతరగతి చదువుతుంది ఎస్సై బి రవికుమార్ కేసునమోదు చేశారు మృతదేహాన్ని పోస్టుమార్టం కు తరలించారు శ్రావణి మృతి తో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి

## కమ్యూనిస్టులే నిజమైన దేశభక్తులు.

**..సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొండు బానేష్..**



బెల్లంపల్లి, జూన్ 18( అక్షరం న్యూస్)

కమ్యూనిస్టులే నిజమైన దేశభక్తులు అని సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొండు బానేష్ పేర్కొన్నారు. బుధవారం రోజు తాండూర్ మండలం నీలాయపల్లి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.అనంతరం సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొండు బానేష్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటంలో అనేక ఉద్యమంలో పోరాటాలు కొనసాగించారని,భూమి కోసం భుక్తి కోసం అనేక పోరాటాలు కొనసాగించారని, దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటాలు కొనసాగించారని, ప్రత్యేక రాష్ట్రావిభజన కోసం పనిచేశారని ఆయన అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మంచిర్యాల జిల్లా 4. వ మహాసభలను ఈనెల 21న బహిరంగ సభ 22న ప్రతినిధుల సభ ఉంటుందని అన్ని వర్గాల ప్రజలు మంచిర్యాల పట్టణానికి వచ్చి మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ...

**ఎన్నికైన సిపిఐ నూతన కమిటీ..**

ఎడ్ల గోపాల్ గ్రామ కార్యదర్శిగా, ఊరడి లచ్చన్న సహాయ కార్యదర్శి, శ్రీనివాస్ కోశాధికారి,కౌన్సిల్ సభ్యులుగాబొంతల భూమయ్య,కోయ పోచన్న, మేడి గణేష్, ఊరడి రవి,విగ్నేష్, రాజేష్. రామెల్ల లక్ష్మి లను ఎన్నుకోవడం జరిగినది.

## రైతు భరోసా విడుదల చేసినందుకు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



చొప్పదండి/ కరీంనగర్,జూన్ 18 (అక్షరం న్యూస్)

తెలంగాణ ప్రజా ప్రభుత్వం లో రైతు భరోసా కింద తొమ్మిది వేల (9,000/- )కోట్ల రూపాయలను ఏకధాటిగా విడుదల చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞత తెలుపుతూ చొప్పదండి మండలం కట్నపెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యం లో గ్రామ ప్రజలు, రైతులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ల చిత్ర పటానికి పాలాభిషేకం చేసినారు.ఇట్టి కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ,పట్టణ అధ్యక్షులు నిజనపురం చందు,ఆత్మ ఛైర్మెన్ గుర్రం రాజేందర్ రెడ్డి,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమండ్ల గంగయ్య గౌడ్, ఒళ్ళాల కృష్ణహరి,,గుర్రం రమేష్, గ్రామ రైతులు,ప్రజలు,మండల నాయకులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో రూ. 250 కోట్ల 67 లక్షల రైతు భరోసా నిధులు జమ

ఇ-ఖమ్మం / రిపోర్టర్ జూన్ 18 (అక్షరంన్యూస్)

రైతుల ఖాతాల్లో 250 కోట్ల 67 లక్షల రైతు భరోసా నిధులు జమ చేసామని జిల్లా వ్యవసాయ అధికారి జి. పుల్లయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 3 లక్షల 53 వేల 794 మంది రైతుల ఖాతాల్లో మొత్తం 436 కోట్ల 84 లక్షల 65 వేల 365 రూపాయలు జమ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 2 లక్షల 88 వేల 151 మంది రైతులకు 250 కోట్ల 67 లక్షల 89 వేల 542 రూపాయలను రైతు భరోసా వానాకాలం-2025 క్రింద రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వ్యవసాయ అధికారి తెలిపారు.

## రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వివేక్ ను సన్మానించిన వినోద్ ....



బెల్లంపల్లి, జూన్ 18 అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, మైనింగ్, జియాలజి శాఖ మంత్రిగా బుధవారం నాడు ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూర్ ఎమ్మెల్యే డా.వివేక్

పదవి బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామికి ఆయన సోదరుడు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పుష్పగుచ్చం అందజేసిశాలువాతో సన్మానించిశుభాకాంక్షలను తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణా రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, మైనింగ్, జియాలజి శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూర్ ఎమ్మెల్యే డా. వివేక్ వెంకటస్వామి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మినిస్టర్ ఛాంబర్లో ఆయన సన్నిహితులు మరియు కుటుంబ సభ్యుల సమక్షంలో బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి, ఎమ్మెల్యే నాగరాజు గారు,చెన్నూరు నియోజకవర్గం నుండి పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి కి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యుల సోదరులు బెల్లంపల్లి ఎమ్మెల్యే బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా విశేష సేవలు అందించి కార్మిక వర్గానికి న్యాయం అందించడంలో సంబంధిత శాఖ మాత్యులు వివేక్ ముందుంటారని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తన తండ్రి దివంగత గడ్డం వెంకటస్వామి కార్మిక నేతగా విశేష సేవలు అందించి అభిమానం సంపాదించుకోవడం జరిగిందని, తన తండ్రి ఆశయ సాధనకలో సోదరుడు సైతం విశేష సేవలు అందించి సంబంధిత శాఖకు వన్నె తెచ్చే విధంగా పాటుపడాలని ఆకాంక్షించారు.

# సివిల్ పంచాయతీలకు అడ్డగా మారిన "పోలీస్ స్టేషన్లు"


-కాంగ్రెస్ పాలనలో రాక్షస పాలన సాగుతుంది

-రేవంత్ రెడ్డి పై సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఫైర్




రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్థాపన/ జూన్ 18 (అక్షరం న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ పాలనలో సివిల్ పంచాయతీలకు పోలీస్ స్టేషన్లు అడ్డాలుగా మారాయని సిరిసిల్ల ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. బుధవారం రోజున సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం అంకుసాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీటీసీ కర్క బోయిన కుంటయ్య ఆత్మహత్య చేసుకున్న సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కుంటయ్య భూమిని కాంగ్రెస్ వాళ్లు కబ్జా చేయగా పోలీసులకు ఫిర్యాదు చేస్తే కుంటయ్యపై ఉల్టా కేసు బనాయించి వేధించడంతో ఆత్మహత్య చేసుకున్నాడని మండిపడ్డారు. కుంటయ్య చావుకు కారణమైన పోలీసులను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం రేవంత్ రెడ్డి సర్కార్ పాలనలో సివిల్ పంచాయతీలకు పోలీస్ స్టేషన్లు అడ్డగా మారాయని ధ్వజమెత్తారు. గత బిఆర్ఎస్ పాలనలో మేము ఇలాంటి రాక్షస పాలన చేయలేదని అన్నారు. రాజకీయాలలో గెలుపు ఓటమి సహజమని ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయలేదని మండిపడ్డారు.

# ఆపరేషన్ కగార్‌దే పైచేయి !



న్యూఢిల్లీ,జూన్ 18

ఆపరేషన్ కగార్‌కు నిరసనగా ఇందిరాపార్కు వద్ద అఖిల పక్షాలు మహాధర్నా చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలని పలువురు ఈ మహాధర్నాలో డిమాండ్ చేశారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని కోరారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, తమ్మినేని వీరభద్రం, నారాయణమూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నా జరిగి 24 గంటలు కూడా గడవక ముందే మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగి అగ్రనేతలు ముగ్గురు నేలకొరిగారు. ఈ ఎన్‌కౌంటర్‌తో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉలిక్కిపడింది. నాడు విప్లవ ఉద్యమానికి ఊతమిచ్చిన వెలిశాల.. నేడు శోకసంద్రంలో మునిగింది. ఇదే గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్, ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్ వార్ ఉద్యమంలోకి వెళ్లిన గాజర్ల రవి అంచెలంచెలుగా ఎదిగారు. దళ సభ్యుడి స్థాయి నుంచి కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వంతో మావోయిస్టులు జరిపిన శాంతి చర్చల్లో ప్రతినిధిగా ఉన్నారు. గాజర్ల రవిపై 25 లక్షల రివార్డు ఉంది. మొత్తంగా అగ్రనేతలు అంతా హతమవుతన్నారు. కేంద్రం ఏదైతే కోరుకుంటందో అదే జరుగుతోంది. నిజానికి పీపుల్స్ వార్ రాకతోనే గ్రామాల్లో పెత్తందారీ వ్యవస్థ అంతరించింది. దొరల సామ్రాజ్యానికి చెక్ పడింది. గడీల పాలన అంతమొందింది. ఊర్లో భూస్వాముల అఘాయిత్యాలు ఆగాయి. రాజకీయ నేతల దూకుడు తగ్గింది. ఏదైనా పనిచేయాలంటే రాజకీయ నాయకులు భయపడేవారు. కానీ ఇప్పుడు రాజకీయ నాయకుల పెత్తనం పెరిగింది. భయమన్నది లేకండా పోయింది. అఇకారంలోకి వచ్చి భూములను కబ్జ చేస్తున్నారు. అప్పనంగా అమ్ముకుంటున్నారు. తప్పుడు పనులు చేసే రాజకీయ నాయకులకు, బూకబ్జాదారులకు పీపుల్స్ వార్ హయాలో భయం ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేకుండా పోయింది. ఎందుకంటే దళాలను చుట్టుముట్టి మట్టుబెడుతున్న కారణంగా మావోలు అంతరించి పోతున్నారు. ముఖ్యంగా మావోలను అంతమొందించాలని కేంద్రం కంకణం కట్టుకుంది. ఈ సమయంలో ఇక చర్చలకు తావు లేదన్న విధంగా కేంద్రం మొండిగా ఉంది. మావోలపైనే ఎందుకనో దూకుడుగా వ్యవహరిస్తోంది. కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత కానీ, మణిపూర్‌లో అల్లర్లు అణచివేయడంలో కానీ ఇంత దూకుడు కనిపించడం లేదు. అందుకే ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరిస్తోందని మహాధర్నాలు పలువురు నేతలు విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో ఎక్కువ మంది ఆదివాసీలే చనిపోతున్నారని కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతియుత చర్చలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ తమ పార్టీ దృష్టిలో ఆపరేషన్ కార్పొరేట్ కబ్జా అని.. మానవత్వానికి ఇది ఒక మచ్చ అని పలువురు విమర్శించారు. అణచివేయాల్సింది మావోయిస్టులను కాదు.. దోపిడీనని ఈ ధర్నాలో పాల్గొన్న వారు గళమెత్తారు. మావోయిస్టులను చంపడం కాదు.. జల్, జంగిల్, జమీన్ నినాదానికి పరిష్కారం చూపించాలని కోరారు. ఆదివాసీ, పౌర సంఘాలతో భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపాలన్నారు. శాంతి చర్చలు జరపకపోవడం వల్లే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం నెలకొందని చెప్పారు. 'మావోయిస్టులతో చర్చలు జరపాలని మేం అంటే.. మమ్మల్ని మావోయిస్టులు అంటున్నారు. మేం మావోయిస్టులు అయితే మైకులు ఎందుకు పట్టుకుంటాం.. తుపాకులు పట్టుకునే వాళ్లం'అని కూడా అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ సమస్య నైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోందని ,నక్సలైట్లు చర్చలకు సిద్ధంగా ఉంటే..ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు.

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో మావోయిస్టులతో చర్చలు జరిపారని, మోదీ ప్రభుత్వం మాత్రం మావోలతో చర్చలకు సిద్ధంగా ఉన్నా చంపేస్తోందని విమర్శించారు. మావోయిస్టులను చంపడం తాత్కాలిక ఉపశమన మేనని శాశ్వత పరిష్కారం కాదని గుర్తు చేశారు. శాంతిచర్చలు జరిపితే పరిష్కారం దొరుకుతుందని మోదీ, అమిత్‌షా గ్రహించాలని చెప్పారు. అడవుల్లోని ఖనిజ సంపదను అంబానీ,అదానీలకు దోచిపెట్టేందుకే అమిత్ షా ..నక్సలైట్ రహిత దేశంగా చేస్తామంటున్నారని కూడా విమర్శలు గుప్పించారు. పాకిస్తాన్ తో చర్చలు జరిపిన కేంద్రం.. భరత మాత ముద్దు బిడ్డలైన మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు. అన్యాయాన్ని అడిగిన వాడు నక్సలైట్.. అడగని వాడు ఆల్ రైట్ అనే ఉద్దేశంతో కేంద్రం వ్యవహరిస్తుందని విమర్శించారు. అణిచివేయాల్సింది మావోయిస్టులను కాదు దోపిడీని అని అన్నారు. మావోలతో చర్చలు జరపకున్నా సరే... ఆదివాసీ సంఘాలతో చర్చలు జరపాలని సూచించారు. భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపండి. దేశంలోని సహజ వనరులను ప్రజల అభివృద్ధి కోసమే వాడాలని రాజ్యాంగంలో తెలిపిందన్నారు. చర్చలు జరిపితే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం ఆగుతుందన్నారు. చర్చలు జరగకుంటే మావోయిస్టులకు ఇబ్బంది లేదు... ప్రభుత్వానికి ఇబ్బంది లేదు. కానీ ఆదివాసీ బిడ్డలకు కష్టం వస్తుంది.. వారి హక్కుల భంగం కలుగుతుందని హెచ్చరించారు. కార్పొరేట్ సంస్థలకు అటవీ సంపదను కట్టబెట్టే కుట్రలో భాగంగానే ఆదివాసీలపై కేంద్రం యుద్ధం చేస్తుందన్నారు. అడవిలోకి కేంద్రం ఎందుకు వెళ్తోంది. ఆపరేషన్ కగార్ ప్రైవేట్ సంస్థల కోసమే అని విమర్శించారు. మొత్తంగా ఇప్పుడు కేంద్రం అనుకున్న విధంగా మావోలు అంతమొందించే ప్రక్రియ తుదిదశకు చేరుకుంది. అయితే దోపిడీ ఉన్నంతకాలం పోరాటం ఉంటుంది. రాజకీయ దోపిడీ ఉంటే తిరుగుబాటు తప్పదని చరిత్ర రుజువు చేసింది.

రాజకీయ దోపిడీని అరికట్టాలి. జబ్బుకు చికిత్స చేయడం కన్నా అసలు జబ్బులే రాకుండా నిరోధించ గలగడం ముఖ్యమని వైద్యశాస్త్రంలో చెబుతారు. అందుకోసం కృషి చేయడం మంచిది. సమాజంలో ఉత్పన్నమయ్యే అశాంతికి, ఇతర సమస్యలకు పరిష్కారం చూపకుండా కేవలం మావోలను అణచివేస్తే సమస్య సమిసి పోదని గుర్తించాలి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా, ప్రజలు అసంతృప్తితో చేసే ఆందోళనలపై ప్రభుత్వం తమ బలాన్ని, బలగాలను ప్రయోగించడం వల్ల లాభం లేదు. ఉద్యమాలను, ఆందోళనలను ప్రతిష్ఠగా తీసుకొని ఎంత గొప్పగా వాటిని అణచివేశామో చెప్పుకోవడం సరికాదు. మార్చి 31 వరకు సంపూర్ణంగా నక్సలిజాన్ని నిర్మూలిస్తామని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ ప్రస్తుతం ఎక్కడైతే కేంద్రీకరించి పని చేస్తుందో ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి వారిని మట్టుపెడుతున్న తీరుతో వారు అంతమొందడం ఖాయం కానీ...ప్రజల్లో గూడుకట్టుకున్న ఆందోళనలను మాత్రం అణచివేయడం సాధ్యం కాదని గుర్తించాలి.

## ఇరాన్ అనుమూలాలు లక్ష్యంగా దాడులు

**సెంట్రిఫ్యూజ్‌ల తయారీ కేంద్రంపై ఫైటర్ జెట్లు దాడి**

న్యూఢిల్లీ,జూన్ 18 ఇరాన్ అణుమూలాలను దెబ్బతీయడమే లక్ష్యంగా ఇజ్రాయిల్ దాడులు సాగిస్తోంది. ఇప్పటికే ఈ విషయం ఇజ్రాయిల్ స్పష్టం చేసింది. ఇరాన్ నుంచి ఎన్ని ఎదురుదెబ్బలు తగిలినా.. దాని అణు కార్యక్రమాన్ని దెబ్బతీసేంతవరకు ఇజ్రాయెల్ ఆగేటట్లు లేదు. తాజాగా టెహ్రాన్ అణు కార్యక్రమానికి అత్యంత కీలక పరికరమైన సెంట్రిఫ్యూజ్‌ల తయారీకేంద్రంపై ఐడీఎఫ్ ఫైటర్ జెట్లు దాడి చేశాయి. ఆ దేశ రాజధాని సమీపంలోని ఈ కేంద్రంపై దాదాపు 50 యుద్ధ విమానాలు ఏకకాలంలో విరుచుకుపడ్డట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. దీంతోపాటు చాలా ఆయుధ తయారీ కేంద్రాలను కూడా ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. అణుబాంబుల తయారీలో సెంట్రిఫ్యూజ్‌లు కీలక పాత్ర పోషిస్తాయి. వాస్తవానికి అణుబాంబులో యురేనియం 238ను ప్రాసెస్ చేసి వెలికితీసిన యూరేనియం 235 మూలకాన్ని వినియోగిస్తారు. ఇందుకోసం సెంట్రిఫ్యూజ్ అనే పరికరాన్ని వాడతారు. యురేనియం 238 కొన్ని రసాయనిక చర్యలతో.. యురేనియం హెక్సాఎ÷-లోరైడ్ గ్యాస్‌గా మారుస్తారు. దీనిని సెంట్రిఫ్యూజులోకి పంపించి ప్రాసెస్ చేస్తారు. ఈ క్రమంలో అవి దాదాపు 50,000 ఆర్పీఎంకు పైబడిన వేగంతో తిరిగి భారంగా ఉండే యురేనియం 238కి దూరంగా చేరతాయి. ఇక యురేనియం 235 మూలకాలన్నీ మధ్యభాగానికి చేరతాయి. ఇలా పదేపదే చేసి అణుబాంబుకు యురేనియం సేకరిస్తారు. ఇజ్రాయెల్ దళాలు ఇప్పటికే చేసిన వైమానిక దాడుల్లో ఇరాన్‌లోని అతిపెద్ద అణుకేంద్రమైన నతాంజ్ తీవ్రంగా దెబ్బతిన్నట్లు అంతర్జాతీయ అణుశక్తి సంస్థ నిన్న రాత్రి ధ్రువీకరించింది. దీంతో ఆ సంస్థ ప్రాథమిక అంచనాలను సవరించిన్లటైంది. గతంలో ఈ సంస్థ అధిపతి గ్రోసి స్పందిస్తూ.. ఈ కేంద్రం అండర్‌గ్రౌండ్ నిర్మాణాలకు పెద్దగా నష్టం లేదని పేర్కొన్నారు. కానీ, ఆ తర్వాత అంచనాలను మార్చుకోవాల్సి వచ్చింది.

## చిత్రోదయం

## చిరును డ్రిల్ మాస్టర్ చేసిన అనిల్ రావిపూడి



అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా ఓ సినిమా రూపొందుతున్నది. సంక్రాంతికి వస్తున్నాం మూవీ తర్వాత అనిల్ రావిపూడి కాంబోలో వస్తున్నా ఈ సినిమాపై ఇప్పటి నుండే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను భారీ చిత్రాల నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి,సుష్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరు సరసన నయనతార హీరోయిన్ గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముస్సోరీలో జరుగుతోంది. చిరంజీవి, కేథరీన్ మరియు నయనతార కాంబినేషన్‌లో ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నాడు దర్శకుడు అనిల్ రావిపూడి. అయితే ఈ సినిమాలో మెగాస్టార్ చిరు స్కూల్ లో పిల్లలకు ఆటలు నేర్పించే డ్రిల్ మాస్టర్ పాత్రలో కనిపించబోతున్నాడు. బాలయ్యను కేర్ టేకర్ గా వెంకీ ని కాప్ రోల్ లో చూపించి మెప్పించిన ఈ యంగ్ డైరెక్టర్ ఇప్పుడు చిరును డ్రిల్ మాస్టర్ గా చూపిస్తున్నారు. ఈ సినిమాతో వింటేజ్ చిరు మరోసారి ప్రేక్షకులను అలరిస్తాడని మెగా ఫ్యాన్స్ భావిస్తున్నారు. మాస్ మ్యూజిక్ స్పెషలిస్ట్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న చిరు అనిల్ సినిమాను 2026 సంక్రాంతి కానుకగా రిలీజ్ చేస్తామని ఇదివరకే ప్రకటించారు మేకర్స్. అందుకు అనుగుణంగానే షూట్ ను చక చక ఫినిష్ చేస్తున్నారు. భారీ అంచనాల మధ్య వస్తున్న చిరు ? అనిల్ కాంబో ఎంతటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.

## కియారా కోసం యష్ త్యాగం



కేజీఎఫ్' సిరీస్ ద్వారా దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న కన్నడ స్టార్ యష్.. తన కొత్త ప్రాజెక్ట్ 'టాక్సిక్' కోసం మరింత ఆసక్తికరంగా ప్రిపేర్ అవుతున్నారు. జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా, ఇప్పటికే యష్ బర్త్‌డే స్పెషల్‌గా విడుదలైన గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ లభించింది. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ స్టార్ కియారా అద్వానీ కూడా నటిస్తున్నారు. అయితే చిత్ర షూటింగ్ మొదలైన కొద్దికాలానికే కియారా గర్భవతిగా మారిన విషయం తెలిసిందే.

అయితే గర్భవతిగా ఉన్న కియారాకు షూటింగ్ షెడ్యూల్ సులభంగా ఉండాలనే ఉద్దేశంతో, యష్ తన భాగమైన కొన్ని ముఖ్యమైన సన్నివేశాల షూటింగ్‌ను, బెంగళూరులో కాకుండా, ముంబైకి మార్చాలని నిర్ణయించారట. దీంతో ఆమెకు ప్రయాణ బాధ్యత తగ్గింది. ముంబైలోనే యష్, కియారాల మధ్య సన్నివేశాలను, త్వరగా షూట్ చేసి పూర్తి చేశారట. ఈ విషయం బయటకు వచ్చాక, యష్ సెన్సిటివిటీ, సహనభావం చూసిన ప్రేక్షకులు, అభిమానులు ఆయన పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఒక నటీమణి ఆరోగ్యాన్ని పరిగణనలోకి తీసుకుని, షూటింగ్ లొకేషన్ మార్చడం నిజంగా అరుదైన విషయం అని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక ఈ భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్ కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో కూడా విడుదల కానుంది.



# జూలై 25కు కింగ్‌డమ్ లాక్ అయ్యిందా?



విజయ్ దేవరకొండ కెరీర్‌లో తెరకెక్కుతున్న అత్యంత కీలకమైన చిత్రం 'కింగ్‌డమ్'. తాజా సమాచారం ప్రకారం, 'కింగ్‌డమ్' సినిమా జూలై 25న, శుక్రవారం విడుదల కానుందని ఓ వార్త వైరల్ అవుతుంది. అధికారికంగా ఈ విషయంపై మేకర్స్ ప్రకటించనప్పటికీ, ఆ డేట్‌కే సినిమాను ప్లాన్ చేశారని ప్రచారం సాగుతోంది. పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీగా అంచనాలు ఉన్నాయి. గతంలో లైగర్, ఫ్యామిలీ స్టార్ వంటి ఫ్లాప్స్ కారణంగా.. విజయ్ మార్కెట్ మీద చాలా ప్రభావం పడింది. ఈ నేపథ్యంలో 'కింగ్‌డమ్' ద్వారా తన కెరీర్‌ను మళ్లీ పైకి తీసుకెళ్లాలన్న నమ్మకంతో విజయ్ అడుగులు వేస్తున్నాడు. ఇక ఈ చిత్రానికి జెర్సీ వంటి హిట్‌ను అందించిన గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు.విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే ఇది అత్యధిక బ్జడెట్ కలిగిన పాన్ ఇండియా చిత్రం. ఇక ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేయగా. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, విజయ్ లుక్ అన్నీ కలిసి సినిమాపై పాజిటివ్ బజ్ తెచ్చాయి. అయితే, టీజర్ తర్వాత ఎలాంటి ప్రమోషనల్ మెటీరియల్ విడుదల కాలేదు. పాటలు, ట్రైలర్ లేదా మీడియా ఈవెంట్లపై ఎటువంటి అప్‌డేట్లు లేకపోవడం కొన్ని అనుమానాలు మొదలయ్యాయి. సాధారణంగా ఇలాంటి భారీ చిత్రాలు విడుదలకు రెండు నెలల ముందే సాంగ్స్, ఈవెంట్లు మొదలవుతాయి. కానీ 'కింగ్‌డమ్' మేకర్స్ ఇప్పటికీ ప్రమోషనల్ కార్యక్రమాలపై మౌనమే పాటిస్తున్నారు. ఫ్యాన్స్ మాత్రం చిత్రయూనిట్ నుంచి అధికారిక ప్రకటన కోసం ఆతురతగా ఎదురుచూస్తున్నారు. తన కెరీర్‌ను మళ్లీ నిలబెట్టుకోవాలనుకునే విజయ్ దేవరకొండకు ఈ సినిమా ఎంతో ముఖ్యం. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## క్రీడోదయం

## వన్డేల్లో కొత్త కెప్టెన్‌ను బీసీసీఐ నియమించే అవకాశం



రోహిత్ శర్మ ఇటీవల టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించాడు. అంతకుముందు2024 టీ20 ప్రపంచ కప్ తర్వాత రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో టీం ఇండియా ఓటమి తర్వాత రోహిత్ టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకోవడం ప్రతికూల ప్రభావం చూపనుంది. తాజాగా వన్డే క్రికెట్ నుంచి కూడా రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఒకవేళ వన్డే ఫార్మాట్లో రోహిత్ శర్మ కొనసాగినా కెప్టెన్సీ మార్పు జరిగే అవకాశం ఉందని ప్రచారం జోరందుకుంది. భారత క్రికెట్ నియంత్రణ బోర్డురోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించి, యువ ఆటగాళ్లకు బాధ్యత అప్పగించే అవకాశాలను కొట్టిపారేయలేం. ఒకవేళ రోహిత్ శర్మ ఈ 50 ఓవర్ల ఫార్మాట్ నుంచి రిటైర్ అయితే, వన్డేల్లో భారత జట్టుకు ఎవరు కెప్టెన్ అవుతారో చూడాలి. భారత వన్డే జట్టు కెప్టెన్‌గా రోహిత్ శర్మ కొనసాగుతున్నాడు. ఇటీవల టెస్టులకు వీడ్కోలు పలికాడు. ఒకవేళ వన్డేల నుంచి రోహిత్ శర్మ రిటైర్ అయితే, పరిస్థితి ఏంటని పెద్ద ప్రశ్న తలెత్తవచ్చు. ఇటీవల శుభ్‌మాన్ గిల్‌ను భారత టెస్ట్ జట్టుకు కెప్టెన్‌గా నియమించారు. గిల్ పేరుతో పాటు జస్‌ప్రీత్ బుమ్రా, రిషబ్ పంత్ పేర్లు వినిపించగా.. చివరికి హెడ్ కోచ్ గౌతం గంభీర్, సెలెక్టర్లు గిల్ వైపు మొగ్గుచూపారు. రోహిత్ శర్మ తర్వాత, వన్డేల్లో భారత జట్టు కెప్టెన్ రేసులో ఐదుగురు ఆటగాళ్ల పేర్లు పరిశీలించే అవకాశం ఉంది. వారు గిల్, హార్ధిక్ పాండ్యా, శ్రేయస్ అయ్యర్, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్. అయతే రాహుల్ కు పగ్గాలు ఇచ్చే అవకాశం తక్కువే. పాండ్యా తరచు గాయాలపాలవుతుంటాడు. గిల్, అయ్యర్, పంత్ మధ్య వన్డే కెప్టెన్సీ కోసం పోటీ ఎదురవుతుంది. టెస్టులకు ఎలాగూ కెప్టెన్ చేశారు కనుక శుభ్‌మన్ గిల్ వన్డేల్లోనూ సారథ్య బాధ్యతలు అందుకునే అవకాశాలు అధికంగా ఉన్నాయి. రిషబ్ పంత్, అయ్యర్‌ల నుంచి గిల్‌కు పోటీ ఎదురవ్వొచ్చు. ఒక్కో ఫార్మాట్ కు ఒక్కో కెప్టెన్ బదులుగా రోహిత్ ఉన్న సమయంలోనే కెప్టెన్సీ పగ్గాలు మరో ప్లేయర్‌కు దక్కడాన్ని కొట్టిపారేయలేం. వన్డేల్లో కెప్టెన్‌గా రేసులో అయ్యర్ పేరు కచ్చితంగా ఉంటుంది. ఐపీఎల్ గత 4 ఐపీఎల్ సీజన్లలో కెప్టెన్‌గా తానేంటో నిరూపించుకున్నాడు. బ్యాటర్‌గానూ సత్తా చాటుతున్నాడు. దేశవాలీలోనూ మ్యాచ్‌లాడి మరింత రాటుదేలాడు. గిల్, అయ్యర్‌లలో ఎవరికి పగ్గాలు అప్పగిస్తారో నని క్రికెట్ ప్రేమికులు అప్పుడే డిస్కషన్ మొదలుపెట్టారు. భారత జట్టుకు ప్రస్తుతం 3 ఫార్మాట్లలో ముగ్గురు వేర్వేరు కెప్టెన్లు ఉన్నారు. వన్డేల్లో రోహిత్ శర్మ, టెస్టుల్లో కొత్త కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ బాధ్యతలు చేపట్టాడు. సూర్యకుమార్ యాదవ్ టీ20ల్లో భారత జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు. రోహిత్ శర్మ వచ్చే వన్డే వరల్డ్ కప్ వరకు ఆడతాడని అతడి సన్నిహితులు చెబుతున్నారు. కానీ కెప్టెన్‌గా హిట్ మ్యాన్‌నే కొనసాగిస్తారని ఎవరూ గ్యారంటీ ఇవ్వలేరు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609